# తానా పత్రిక

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

## Telugu Association of North America

❖ Volume - 33 ❖ Issue - 1 ❖ April 2026



OWN AN

# AWARD-WINNING FRANCHISE




Entrepreneur
45TH ANNUAL
FRANCHISE 500
TOP LOW-COST
2024

With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.



bestbrains
LEARNING CENTERS

Volume-33 Issue-2
May 2026


# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

***Our Mission***

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**


*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

*President*
**Naren Kodali**
703-371-5029; president@tana.org

*Executive Vice President*
**Srinivas Lavu**
(770) 329-5642; evp@tana.org

*Immediate Past President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; pastpresident@tana.org

*Secretary*
**Sunil Pantra**
(248) 469-2349; secretary@tana.org

*Treasurer*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; treasurer@tana.oerg

*Joint Secretary*
**Lokesh Konidala**
(469) 585-9064; jointsecretary@tana.org

*Joint Treasurer*
**Rajesh Yarlagadda**
(919) 523-3028; jointtreasurer@tana.org

*Community Services Coordinator*
**Sai Bollineni**
(551) 689-1841; communityservice@tana.org

*Cultural Services Coordinator*
**Saisudha Paladugu**
(703) 282-7308; culturalservice@tana.org

*Women Services Coordinator*
**Sohini Ayinala**
(678) 720-8423; women@tana.org

*Special Projects Coordinator*
**Nagamalleswara Panchumarthy**
(60) 372-41437; specialprojects@tana.org

*International Coordinator*
**Krishna Prasad Sompally**
(617) 515-5149; internationalcoordinator@tana.org

*Sports Coordinator*
**Siva Linga Prasad Chava**
(240) 821-4255; sportscoordinator@tana.org

*Health Services Coordinator*
**Madhuri Yeluri**
980-322-5177; healthservices@tana.org

*Benefits Coordinator*
**Venkateswara Rao Singu**
(314) 680-8649; benefitscoordinator@tana.org

*Media Coordinator*
**Paramesh Devineni**
(860) 593-798; mediacoordinator@tana.org

*NRI Students Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
(630)776 -9394; NRIstudentscoordinator@tana.org

*Social Welfare Coordinator*
**Suneel Devarapalli**
(404) 536-1183; socialwelfarecoordinator@tana.org

*Youth Coordinator*
**Srinivasa Rao Cherukuri**
(732) 331-4082; youthcoordinator@tana.org

*Education Coordinator*
**Venkata Rao Adusumalli**
(650) 440-2670; educationcoordinator@tana.org

*Regional Coordinators*

**Sudheer Chand Narepalepu -** New Jersey
**Srinivas Bharthavarapu -** New York
**Phani Kantheti -** Mid Atlantic
**Sudheer Kommi -** Capital
**Ravi Chandra Vadlamudi -** Appalachian
**Ramprasad Chilukuri -** North
**Pradeep Kumar Chandanam -** Ohio Valley
**Ravi Kumar Potla -** South Central
**Satish Kotapati -** DFW
**Hemakumar Gotti -** Southern California
**Mounika Manikonda -** New England
**Shekar Kollu -** Southeast
**Rama Krishna Vankina -** North Central
**Sudheer Unnam -** North West
**Sriram Sunkari -** North West




ముఖచిత్రం
ఫోటో: శ్రీ అట్లూరి


బే ఏరియాలో పాఠశాల 13వ వార్షికోత్సవం
16





ఆస్టిన్ పాఠశాల 6వ వార్షికోత్సవ వేడుకలు
20

ఛార్లెట్‌లో తానా అడాప్ట్ స్ట్రీట్ కార్యక్రమం
24





ఛార్లెట్‌లో మదర్స్ డే వేడుకలు
26

అట్లాంటాలో తానా ఇరవై టీములతో వాలీబాల్ టోర్నమెంట్
34




## ఇంకా...


TANA Foundation Donation Form ... 06
Editorial ... 07
TANA Executive Committee ... 08
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
కాలేజీ విద్యార్థులకు ఉపయోగపడిన స్కాలర్‌షిప్ వెబినార్ ... 22
తానా మర్మ థెరపీ మేనేజ్‌మెంట్ విజయవంతం ... 30
తానా విల్ అండ్ ట్రస్ట్ విజయవంతం ... 32
తానా ప్రపంచ సాహిత్యవేదిక 6వ వార్షికోత్సవం ... 40
అమెరికా తిరుపతి - పిట్స్‌బర్గ్ ... 46
నివాళి- శొంఠి శారదాపూర్ణ ... 49
కథ - ఆడ్ జాబ్ - మధు పెమ్మరాజు ... 50
పుస్తక సమీక్ష: మహిమాలయం
వడ్లపల్లి పద్మావతి ... 58
వంశీ పాలమారిన జ్ఞాపకాలు
తాతిగాడి పాట ... 60
జ్ఞాపకాలు - పేరివారి పిట్టగోడ
- ఎ. జగన్నాథ శర్మ ... 68
సినిమా -
చీకటిరాజ్యంలో వెలుగుతున్న హీరోలు
- శ్రీ అట్లూరి & జలపతి ... 70



KIRTILALS
Timeless craftsmanship.
A legacy that shines through generations
Visit our NJ Lounge at:
1000 Woodbridge Center Dr, Suite 100, Woodbridge, NJ 07095.
For any questions, please call 908-244-3300
www.kirtilals.com /kirtilalsonline
Scan to explore

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:____________________________ Phone:____________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ____________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***



## సంపాదకీయం

రెండు తెలుగు రాష్ట్రాలలో ఒకటయిన ఆంధ్రప్రదేశ్‌కు పార్లమెంట్ చట్టంతో ఎట్టకేలకు అధికారిక రాజధాని ఏర్పడినట్లయింది. ఎవరు ఎన్ని రకాలుగా ఆటంకాలు సృష్టించినా ఇప్పుడు అది శాసనబద్ధమైన రాజధాని. ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్న రాజధాని నిర్మాణ పనులు శరవేగంతో పూర్తయ్యి మరో రెండు మూడేళ్లల్లో ఒక స్థాయి రాజధానిని చూడగలమన్న నమ్మకం ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో ఏర్పడింది. అలాగే తెలంగాణ రాజధాని హైదరాబాదు పరిసర ప్రాంతంలో మరో కొత్త నగరం ఏర్పాటు కాబోతోంది. అది కూడా పూర్తయితే భారతదేశ చిత్రపటంలో రెండు తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేక గుర్తింపు నమోదు అవుతుంది. ఇది మన తెలుగు వారందరికీ గర్వకారణం.

ఒక వ్యక్తి జీవితంలో అయినా, సంస్థ జీవితంలో అయినా అర్ధ శతాబ్దం ముఖ్యమైన మైలురాయి అనడంలో సందేహం లేదు. ప్రవాసుల సంస్థల్లో ప్రపంచంలోనే అతి పెద్దది, ముఖ్యమైనది ‘ఉత్తర అమెరికా తెలుగు సంఘం - తానా.’ ఇప్పుడు తానా 50వ వసంతంలోకి అడుగు పెడుతోంది. గతాన్ని పునరావలోకనం చేసుకుని, సంస్థని భవిష్యత్ తరాలకి భద్రంగా అందించడానికి చర్యలు తీసుకోవలసిన సమయం ఇది. ఆ మార్గంలోనే తానా పయనిస్తున్నది. ఇది కూడా ప్రపంచంలోని తెలుగువారందరికీ గర్వకారణమే.

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలకు అమెరికాలో ప్రత్యామ్నాయంగా వెలుగొందే పెన్సిల్వేనియాలోని పిట్స్‌బర్గ్ దేవాలయం కూడా 50వ వసంతంలోకి ప్రవేశించింది. ఆ దేవాలయానికి సంబంధించిన కొన్ని విశేషాలు ఈ సంచికలో ప్రత్యేకం.

తానా సేవా కార్యక్రమాలు నిరాఘాటంగా సాగుతూనే ఉన్నాయి.

అమెరికాలోని తెలుగు వారందరికీ శుభాకాంక్షలు!

ధన్యవాదాలతో...

సాయి బ్రహ్మానందం గొర్తి

# TANA EXECUTIVE COMMITTEE - 2025-2027



**Naren Kodali**
*President*



**Srinivas Lavu**
*Executive Vice President*



**Niranjan Srungavarapu**
*Past President*



**Dr. Prasad Nalluri**
*Foundation Chairman*



**Sunil Pantra**
*Secretary*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*



**Lokesh Konidala**
*Joint Secretary*



**Rajesh Yarlagadda**
*Joint Treasurer*



**Sai Bollineni**
*Community Service Coordinator*



**Saisudha Paladugu**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Special Projects Coordinator*



**Krishna Prasad Sompally**
*International Coordinator*



**Sivalinga Prasad Chava**
*Sports Coordinator*



**Madhuri Yeluri**
*Health Services Coordinator*



**Venkateswara Rao Singu**
*Benefits Coordinator*



**Paramesh Devineni**
*Media Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*NRI Students Coordinator*



**Suneel Devarapalli**
*Social Welfare Coordinator*



**Srinivasa Rao Cherukuri**
*Youth Coordinator*




**Venkata Rao Adusumalli**
*Education Coordinator*


# REGIONAL COORDINATORS


**Sudheer Chand Narepalepu**
*New Jersey*


**Srinivas Bharthavarapu**
*New York*


**Phani Kantheti**
*Mid Atlantic*


**Sudheer Kommi**
*Capital*


**Ravi Chandra Vadlamudi**
*Appalachian*


**Ramprasad Chilukuri**
*North*


**Pradeep Kumar Chandanam**
*Ohio Valley*


**Ravi Kumar Potla**
*South Central*


**Satish Kotapati**
*DFW*


**Hemakumar Gotti**
*Southern California*


**Mounika Manikonda**
*New England*


**Shekar Kollu**
*South East*


**Ramakrishna Vankina**
*North Central*


**Sudheer Unnam**
*North West*


**Sriram Sunkari**
*North West*

# TANA BOARD OF DIRECTORS - 2025-2027




**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Anil. C. Uppalapati**
*Director*



**Bharath Maddineni**
*Director*



**Janardhan Nimmalapudi**
*Director*



**Venkat Koganti**
*Director*



**Naren Kodali**
*President*
*Ex Officio Member*



**Niranjan Srungavarapu**
*Past President, EC*
*Ex Officio Member*



**Srinivas Lavu**
*Executive Vice President, EC*
*Ex-Officio Member*



**Sunil Pantra**
*Secretary*
*Ex Officio Member*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*
*Ex Officio Member*



**Dr. Prasad Nalluri**
*Chairman*
*Ex-Officio Member*



**Bhakta Balla**
*Secretary, Ex-Officio*
*Member*



**Srinivasa Oruganti**
*Treasurer*
*Ex-Officio Member*

# TANA FOUNDATION 2025-2027



**Dr. Prasad Nalluri**
*Chairman*



**Bhakta Balla**
*Secretary*



**Srinivasa Oruganti**
*Treasurer*



**Naren Kodali**
*President (Ex-Officio)*



**Srinivasa Kukatla**
*Foundation Trustee*



**Raja Surapaneni**
*Foundation Trustee*



**Srinivas Yenduri**
*Foundation Trustee*



**Ramakrishna Chowdary Allu**
*Foundation Trustee*



**Suresh Puttagunta**
*Foundation Trustee*



**Sridhar Gottipati**
*Foundation Trustee*



**Srinivas Chand Gorrepati**
*Foundation Trustee*



**Sreekanth Doddapaneni**
*Foundation Trustee*



**Kiran Duggirala**
*Foundation Trustee*



**Trilok Kantheti**
*Foundation Trustee*



**Sateesh Kommana**
*Foundation Trustee*



**Tagore Mallineni**
*Foundation Trustee*



**Devendra R Lavu**
*Foundation Trustee*



**Satish Meka**
*Foundation Trustee*



**Madhukara B. Yarlagadda**
*Foundation Trustee*

# రైతు కోసం తానా

విత్తనం మొలకెత్తాలి...
చేనులో కలుపు పీకాలి...
పంటకు పట్టిన చీడను వదిలించాలి...
అకాల వర్షాలను తట్టుకోవాలి...
ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...
సమాజానికి ఆహారం పెట్టాలి...
తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ
కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న
రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.
రండి...
'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...
కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

## TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా



SCAN FOR DONATION

SUPPORT FARMERS
WITH COST-EFFECTIVE, EASY-TO-USE
LIGHTWEIGHT SPRAYERS
AND PROTECTIVE KITS THAT ENHANCE
CROP PRODUCTIVITY AND ENSURE
THEIR HEALTH AND SAFETY.



PER EACH
POWER SPRAYER WITH
PROTECTIVE KIT **$100**



MASK | GLOVES, | GOGGLES | TORCH LIGHT | UMBRELLA

**Donate: https://tana.org/donation/tana/80**

**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

## TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా

# TARPAULINS



SCAN FOR DONATION

**PER EACH TARPAULIN: $25**

"Support our farmers with multi-use "Tarpaulins" for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."





**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# Brilliant Springs

## Skills today

## Confidence tomorrow

**Learning at Brilliant Springs is interactive, engaging, and practical.**




### Focus

- ✓ Coding
- ✓ Mental Math
- ✓ Maths (School)
- ✓ Science

Small class sizes

**Big results!**

**Contact us today**

info@brilliantsprings.com

www.brilliantsprings.com



# బే ఏరియాలో ఘనంగా పాఠశాల 13వ వార్షికోత్సవం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మరియు బే ఏరియా తెలుగు అసోసియేషన్ (బాటా) సంయుక్తంగా నిర్వహించిన పాఠశాల 13వ వార్షికోత్సవం (వసంతోత్సవం) అత్యంత వైభవంగా జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులతో కలిపి దాదాపు 500 మందికి పైగా అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ వార్షికోత్సవంలో భాగంగా సుమారు 6 గంటల పాటు సాగిన కార్యక్రమాలు వచ్చిన అతిథులందరికీ కనువిందు చేశాయి. గుణపాఠం, పరమానందయ్యగారి శిష్యులు, శివసంకల్పం నాటికలను పిల్లలు ప్రదర్శించారు. వీటితోపాటు శ్లోకాలు, పద్యాలు, గేయాలను పాఠశాల పిల్లలు ఆలపించారు. కార్యక్రమంలో అత్యంత ఆసక్తికరమైన అంశం గ్రాడ్యుయేషన్ వాక్. వివిధ కేంద్రాలకు చెందిన ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వేదికపై నడుస్తూ వచ్చి సర్టిఫికెట్లు అందుకున్నారు. రంగురంగుల బ్యానర్లు, కళాఖండాలు మరియు పూలతో అలంకరించిన ఆడిటోరియం పండుగ వాతావరణాన్ని తలపించింది. అతిథులు, నిర్వాహకులు అందరూ సంప్రదాయ దుస్తులలో మెరిసిపోయారు.

ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విశాఖపట్నం ఎంపీ శ్రీ ఎం. భరత్, ఏపీ ప్రభుత్వ ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి శ్రీ జయరాం కోమటి హాజరై పాఠశాల బృందాన్ని అభినందించారు.

తానా అధ్యక్షులు నరేన్ కొడాలి, తానా ఈవీపీ శ్రీనివాస్ లావు ఈ కార్యక్రమం విజయవంతం అయినందుకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. సుధీర్ వున్నం (తానా ఉత్తర కాలిఫోర్నియా ప్రాంతీయ ప్రతినిధి), భాను మాగులూరి (పాఠశాల ఛైర్మన్), ప్రసాద్ మాంగిన (పాఠశాల కో-చైర్మన్), శివ కాడ (బాటా ప్రెసిడెంట్), విజయ ఆసూరి (అడ్వైజర్), డాక్టర్ రమేష్ కొండ (అడ్వైజర్), డాక్టర్ గీతామాధవి (కరికులమ్ డైరెక్టర్) పాఠశాల వార్షికోత్సవానికి విచ్చేసిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మరియు సమన్వయకర్తల కృషిని ప్రశంసించారు. పాఠశాల ఏటేటా వృద్ధి చెందుతోందని, ప్రస్తుతం బే ఏరియాలో 250 మందికి పైగా విద్యార్థులు ఉన్నారని వారు పేర్కొన్నారు. ఎన్ఆర్ఐ





పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పాఠ్యాంశాలు సులభంగా నేర్చుకునేలా ఉండటం పాఠశాల యొక్క ప్రత్యేకత అని వివరించారు. తెలుగుభాషను, సంస్కృతిని భావితరాలకు అందించడమే పాఠశాల కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వారు వెల్లడించారు. తానా సభ్యులు సుధీర్ వున్నం (తానా ఉత్తర కాలిఫోర్నియా ప్రాంతీయ ప్రతినిధి), వెంకట్ అడుసుమిల్లి (తానా ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్), భక్త బల్లా (తానా ఫౌండేషన్ సెక్రటరీ), శ్రీకాంత్ దొడ్డపనేని (ఫౌండేషన్ ట్రస్టీ), వెంకట్ కోగంటి (తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్), ఇతర తానా నాయకులు కూడా ఈ వేడుకకు హాజరయ్యారు.

బాటా అధ్యక్షులు శివ సంతోషం వ్యక్తం చేస్తూ, పాఠశాల కార్యక్రమంలో బాటా బృందం పూర్తిగా భాగస్వామ్యం అయిందని, తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బాటా కార్యవర్గ కమిటీ సభ్యులైన వరుణ్ (వైస్ ప్రెసిడెంట్), హరి ఎస్, సందీప్ కె, సంకేత్ లను పరిచయం చేశారు.



స్టీరింగ్ కమిటీలో రవి తిరువీధుల, కామేష్ మళ్ల, యశ్వంత్ కుదరవల్లి, సుమంత్ పుసులూరి సభ్యులుగా ఉన్నారు.

కల్చరల్ డైరెక్టర్లుగా శ్రీదేవి పసుపులేటి, శ్రీలు వెలిగేటి, శిరీష బత్తుల, తారక దీప్తి; నామినేటెడ్ కమిటీలో సురేష్ శివపురం, రవి పోచిరాజు, హరీష్ ఇనాంపూడి, సుధాకర్ బైరి; యూత్ కమిటీ సభ్యులుగా గౌతమి, సింధు, అడ్వైజరీ బోర్డు సభ్యులు జయరాం కోమటి, విజయ ఆసూరి, వీరు వుప్పల, ప్రసాద్ మాంగిన, కరుణ్ వెలిగేటి, రమేష్ కొండ, కళ్యాణ్ కట్టమూరి మరియు హరినాథ్ చికోటి ఈ వేడుకను విజయవంతం చేసినందుకు బాటా బృందాన్ని అభినందించారు.



బే ఏరియా పాఠశాల సమన్వయకర్తలు శ్రీదేవి ఎర్నేని, సురేష్ శివపురం, శ్రీదేవి పసుపులేటి, రామదాసు పులి, రవి పోచిరాజు, సునీత రాయపనేని, టీచర్లు శ్రీకాంత్ దాసరధి, షీలా గోగినేని, శరత్ పోలవరపు, దీప్తి మందలి, రాగిణి అరసద, పద్మ సొంటి, శ్రీదివ్య యలమంచి, శ్యామ్ బాలే, శ్రీనివాస్ కొల్లి, విలేఖ్య వెనిగళ్ల తదితరులు ఈ వేడుక విజయవంతమవడానికి కృషి చేశారు.

కార్యక్రమ వేదిక వద్ద విద్యార్థుల నమోదు కోసం రిజిస్ట్రేషన్ బూత్ మరియు ఈ-లెర్నింగ్ పై డెమో ఏర్పాటు చేశారు. అతిథులందరికీ 'భీమవరం రుచులు' వారిచే రుచికరమైన విందు భోజనం వడ్డించారు.



# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

## TELUGU ASSOCIATION OF NORTH AMERICA


శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య ఆశీర్వాదములతో **TANA NY** టీమ్

సంప్రదాయ **TTD** విధానంలో

# శ్రీ శ్రీనివాస కళ్యాణం

**(A Grand Community Celebration)**

నిర్వహిస్తోంది



# SHRI SRINIVASA KALYANAM

# SAVE THE DATE

**Date: Saturday, June 6, 2026**

**Time: 9:30 AM – 1:30 PM**

**Venue : AsaMai Hindu Temple, 80 E Barclay St, Hicksville, NY 11801**

ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదములు పొందాలని అందరిని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము.

**Dr. NAREN KODALI**
President

**SRINIVAS BHARTHAVARAPU**
New York Regional Coordinator
(347) 668 - 9861

**NY Team**

SUCHARITA ANANTHANENI | RAJITHA KALLURI | JITHENDRA YARLAGADDA

DILIP MUSUNURU | PRASAD KOYI | SRINIVAS NADELLA



# ఆస్టిన్ పాఠశాల ఆరవ వార్షికోత్సవ వేడుకలు





అంగరంగ వైభవంగా ఆస్టిన్ పాఠశాల ఆరవ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. తానా పాఠశాల విద్యార్థులు బాల రామాయణం నాటకం ప్రదర్శించారు. పిల్లల ప్రత్యక్ష తెలుగు భాషా సంభాషణతో రామాయణ పాత్రలను చేయడం ఈ కార్యక్రమం ప్రత్యేకత. పాఠశాల పిల్లలు చేసిన అద్భుతమైన నటనకు అందరూ మంత్ర ముగ్ధులయ్యారు.

గౌరవ అతిథిగా సిటి మేయర్ జిమ్ గారు విచ్చేసి, పిల్లలను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా విశ్వ గురుకులం అంకురం పాఠ్యపుస్తకాన్ని వ్యవస్థాపక సభ్యుడు రామ్ మారం విడుదల చేసి, పాఠశాల మరియు విశ్వ గురుకులం విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

పాఠశాల పూర్వ విద్యార్థులైన నిహారిక భమిడిపాటి, రితిక గంగబత్తిన వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. అలాగే పూర్వ విద్యార్థులైన ద్విజేష్ గొంట్ల, సమయ సిద్ధాంత పొట్లచెరువు ఈ సంవత్సరం విద్యార్థులకు బోధించడం అభినందనీయం.





పాఠశాల కో–చైర్ రజని మారం, ఉపాధ్యాయులు అనూష చిట్టూరి, ప్రతూష అట్లూరి, శ్వేత వెలగలేటి, రాజేష్ గంగబత్తిన, శ్రీదేవి కోట, మృదుల కోణంకి, వాసవి కల్వ మరియు విశ్వ గురుకులం ఉపాధ్యాయులు వంశీ భరద్వాజ్‌లను తానా చైర్మన్ నాగేంద్ర శ్రీనివాస్, తానా ప్రెసిడెంట్ నరేన్ కొడాలి అభినందించారు. శ్రీనివాస్ లావు, శ్రీనివాస్ ఒరుగంటి, రాజా కసుకుర్తి, ఠాగూర్ మల్లినేనిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.









# కాలేజీ విద్యార్థులకు ఉపయోగపడిన తానా మిడ్-అట్లాంటిక్ స్కాలర్‌షిప్ వెబినార్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం కొత్తగా కాలేజీలో చేరబోయే విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు అలాగే తల్లితండ్రులకు కాలేజీ అడ్మిషన్ల ప్రక్రియపై విలువైన సూచనలు అందించేందుకు నిర్వహించిన తానా స్కాలర్ షిప్ వెబినార్ కార్యక్రమం విజయవంతమైంది. ఇందులో స్కాలర్‌షిప్‌లకు సంబంధించి విలువైన సూచనలను కూడా తెలియజేశారు.


తానా అధ్యక్షులు డా. నరేన్ కొడాలి, బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్-అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి ఫణి కంతేటి, బెనిఫిట్స్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు, ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ వెంకటరావు అడుసుమల్లి అందించిన సహకారం వల్లనే ఈ కార్యక్రమం విజయవంతమైంది.


ఉన్నతవిద్య అవకాశాల గురించి తెలుసుకోవాలనే ఆసక్తితో విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ వెబినార్‌లో భారీ






సంఖ్యలో పాల్గొన్నారు. కళాశాల ప్రవేశాలు, స్కాలర్ షిప్‌లను పొందే అవకాశాల గురించి తెలుసుకున్నారు. అలాగే పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ ప్రొఫైల్‌ను బలోపేతం చేసుకోవడానికి అవసరమైన వ్యూహాలను ఈ కార్యక్రమంలో పంచుకున్నారు. అమెరికాలో కాలేజీ దరఖాస్తులకు ఉపయోగపడే స్కాలర్‌షిప్ గైడ్‌ను హాజరైన వారికి తానా నాయకులు అందించారు.






తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి మాట్లాడుతూ, భవిష్యత్తు విజయాలకు విద్యే బలమైన పునాది అని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా తదుపరి తరాన్ని నడిపించడానికి, వారిని ఉత్తేజితం చేయడానికి మరియు సాధికారత కల్పించడానికి తానా ఎల్లపవిడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

తమ నైపుణ్యంతో విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, వారి విద్యా లక్ష్యాల వైపు ప్రేరేపించిన కాలేజి కౌన్సెలర్, అకడమిక్ కోచ్ జో కేతార్‌గారికి ప్రత్యేక ధన్యవాదాలను తానా నాయకులు తెలియజేశారు.

# ఛార్లెట్‌లో ఘనంగా తానా అడాప్ట్ స్ట్రీట్ కార్యక్రమం




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) గోల్డెన్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకుని కమ్యూనిటీ సేవా కార్య క్రమాల్లో భాగంగా అమెరికాలోని యాభై నగరాల్లో యాభై రహదారులను దత్తత తీసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పర్యావరణ, పరిశుభ్రత, పరిరక్షణ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కార్యక్రమాన్ని తానా చేపట్టింది. అందులో భాగంగా చార్లెట్ నగరంలో ప్రారంభ కార్య క్రమాన్ని నిర్వహించారు.

ఈ అడాప్ట్ స్ట్రీట్ కార్యక్రమం, 'గుడ్ నేబర్ డే' వేడుకల్లో ఛార్లెట్‌లోని తానా నాయకులతోపాటు యాభై మంది పిల్లలు, యాభైమంది తల్లితండ్రులు హాజరు కావడం విశేషం.

ఈ కార్యక్రమంలో భాగంగా చార్లెట్ నగరంలోని Ardrey Kell & Tom Short కూడలిలోని ఇరువైపుల రహదారులను తానా ప్రతినిధులు దత్తత తీసుకున్నారు. ఛార్లెట్ హౌజింగ్, నైబర్ హుడ్ సర్వీసెస్ అధికారి జొనాధన్ హిల్ ఈ కార్యక్రమంలో పాల్గొని తానా నాయకులకు తగిన సూచనలు చేశారు. వారు చేస్తున్న సేవను అభినందించారు. ఈ సందర్భంగా తానా దత్తత తీసుకున్న రోడ్లపై తానా బోర్డులను ఏర్పాటుచేశారు.

ఈ రహదారుల పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నవారందరికీ ఉదయం అల్పాహారం, కాఫీ, టీలను అందించారు. తానా చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ఛార్లెట్ సిటీ కౌన్సిల్ మెంబర్ ఎట్ లార్జ్ డింపుల్ అజ్మీరా









అభినందించారు. తానా చేస్తున్న ఈ సేవా కార్యక్రమం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. తానా నాయకులకు ఆమె అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిని ఉద్దేశించి తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి మాట్లాడారు. తానా స్వర్ణోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా చేపట్టామని అంటూ, ఈ కార్యక్రమాన్ని ఛార్లెట్‌లో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిని ఆయన అభినందించారు. ఇవిపి శ్రీనివాస్ లావు కమ్యూనిటీ సర్వీస్ కో ఆర్డినేటర్ సాయి బొల్లినేని కూడా అభినందించారు. ఛార్లెట్‌లోని తానా నాయకులు నాగ పంచుమర్తి, ఠాగూర్ మల్లినేని, మాధురి ఏలూరి, కిరణ్ కొత్తపల్లి, రవి (నాని) వడ్లముడి తదితరులు ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేశారు.









# ఛార్లెట్‌లో ఘనంగా మదర్స్ డే వేడుకలు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు ఛార్లెట్‌లో మే 16వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు దాదాపు 500మందికి పైగా మహిళలు రావడం విశేషం. అందులో తల్లితోపాటు, కూతుళ్లు కూడా పెద్ద సంఖ్యలో ఈ వేడుకకు హాజరై సరికొత్త రికార్డును సృష్టించారు.

ఆటలు, పాటలు, విందుభోజనాలు, డ్యాన్స్‌లు, ఇతర కార్యక్రమాలతో వేడుకలు కన్నులవిందుగా జరిగాయి.

తానా అధ్యక్షుడు నరేన్ కొడాలితోపాటు, జాయింట్ ట్రెజరర్ రాజేష్ యార్లగడ్డ, కమ్యూనిటీ సర్వీస్ కో ఆర్డినేటర్ సాయి బొల్లినేని తదితరులు ఈ వేడుకలకు హాజరయ్యారు.

ఛార్లెట్‌లో ఉన్న తానా హెల్త్ సర్వీసెస్ కో ఆర్డినేటర్ మాధురి ఏలూరి ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించడంతోపాటు వచ్చినవారంతా ఎంజాయ్ చేసేలా ఏర్పాట్లను చేశారు.

ఛార్లెట్‌లో ఉన్న తానా నాయకులు నాగ పంచుమర్తి, ఠాగూర్ మల్లినేని, కిరణ్ కొత్తపల్లి, రవి (నాని) వడ్లముడి తదితరులు కూడా ఈ వేడుక విజయవంతానికి కృషి చేశారు.

ఈ వేడుకకు అతిధిగా వర్జీనియా నుండి అందెలరవమిది ఫేమ్ ఇంద్రాణి దావలూరి వచ్చారు. ఆమె తన ప్రసంగంలో మహిళల ప్రాముఖ్యతను తెలియజేశారు.

అలాగే సిన్సినాటి నుండి ప్రత్యేకంగా విచ్చేసిన ప్రముఖ యూట్యూబ్ ఇన్‌ఫ్లుయెన్సర్ 'అమ్మమ్మడు' కూడా ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె కూడా ఒక గేమ్‌ను నిర్వహించి వచ్చినవారిలో ఉత్సాహాన్ని నింపారు.

యాంకర్ స్రవంతి ప్రత్తిపాటి తనదైన శైలిలో ఎంతో హుందాగా, ఆకట్టుకునేలా కార్యక్రమాన్ని నడిపించడంతోపాటు వచ్చినవారితో వివిధ రకాలైన గేమ్స్‌ను నిర్వహించారు.


















సింగర్ స్నిగ్ధ ఎల్లేశ్వరపు ఆలపించిన మధురమైన గీతాలు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన పద్మజ కొమ్మినేని, జ్యోత్స్న గంట, సౌమ్యశ్రీ తల్లాంకి, ఝాన్సీ అబ్బూరి, జ్యోత్స్న కాండ్లగుంటల అంకిత భావాన్ని నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు.








Triveni SUPER MARKET
PROUD SPONSOR OF TANA Mother's Day CELEBRATION


TRIANGLE ENTERTAINMENTS PRESENTS

# మర్మ థెరపీ ఫర్ పెయిన్ మేనేజ్‌మెంట్ విజయవంతం


ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) న్యూజెర్సీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'మర్మ థెరపీ ఫర్ పెయిన్ మేనేజ్‌మెంట్' (హోలిస్టిక్ హీలింగ్ క్లాస్) కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసింది. జూమ్ వేదికగా దాదాపు రెండు గంటలపాటు సాగిన ఈ సదస్సులో వందమందికి పైగా ప్రవాస తెలుగువారు ఉత్సాహంగా పాల్గొన్నారు. సహజసిద్ధ పద్ధతుల ద్వారా నొప్పి నివారణ, సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా జరిగిన ఈ కార్యక్రమం హాజరైనవారికి విజ్ఞాన దాయకంగా నిలిచింది.

## ప్రాచీన విజ్ఞానంతో ఆధునిక సమస్యలకు పరిష్కారం

గంటల తరబడి కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేసే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న మెడ నొప్పి, వెన్ను నొప్పి, ఒత్తిడి వంటి దైనందిన ఆరోగ్య సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. ప్రఖ్యాత యోగాచార్య సి.హెచ్. కొండారెడ్డి ముఖ్య వక్తగా పాల్గొని, 'శక్తి శరీరం' (ఎనర్జీ బాడీ) అనే భావనను సోదాహరణంగా వివరించారు. శరీరంలోని నిర్దిష్ట మర్మ స్థానాలను ప్రేరేపించడం ద్వారా నొప్పులను సులభంగా నివారించుకోవచ్చని, మందులపై ఆధారపడకుండా దైనందిన జీవితంలోనే ఆరోగ్యాన్ని కాపాడుకునే ఆచరణాత్మక మెళకువలను ఆయన పంచుకున్నారు.

## ఆయుర్వేదం – కృత్రిమ మేధ సమ్మేళనం

భారతీయ ప్రాచీన శాస్త్రాలైన ఆయుర్వేదం, మర్మ చికిత్సల ప్రాశస్త్యాన్ని వివరిస్తూ, ఆధునిక యుగంలో కృత్రిమ మేధ (AI) సాంకేతికతను ఆరోగ్యరంగంలో ఎలా సమర్థవంతంగా వినియోగించుకోవచ్చనే అంశంపై ఆసక్తికర చర్చ సాగింది. 'ప్రాచీన భారతీయ విజ్ఞానం, ఆధునిక సాంకేతికత కలిసి సాగితే మానవాళికి ఎంతో మేలు జరుగుతుంది' అని వక్త అభిప్రాయపడ్డారు. అంతర్గత శరీర ప్రేరణ, శక్తి సమతుల్యత వంటి అంశాలపై తమకు విలువైన అవగాహన లభించిందని పాల్గొన్నవారు సంతృప్తి వ్యక్తం చేశారు.



ఈ కార్యక్రమం తానా ప్రెసిడెంట్ డా. నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, ఫౌండేషన్ చైర్మన్ డా. ప్రసాద్ నల్లూరి, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ చైర్మన్ డా. నాగేంద్ర శ్రీనివాస్ కొడాలిల పర్యవేక్షణలో తానా యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి, ఈవెంట్ కోఆర్డినేటర్ దశరథ్ తలపనేని ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తానా ఫౌండేషన్ ట్రెజరర్ శ్రీనివాస్ ఓరుగంటి, ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ మేకా, న్యూజెర్సీ ప్రాంతీయ ప్రతినిధి సుధీర్‌చంద్ నారెపాలేపు, కోశాధికారి రాజా కసుకుర్తి, న్యూయార్క్ ప్రాంతీయ ప్రతినిధి శ్రీనివాస్ భర్తవరపు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమ సమన్వయంలో వాలంటీర్లుగా శ్యామ్‌ప్రసాద్ అంబటి, భగత్ మారెళ్ల, సర్వేష్ ఎర్రగుంట్ల, రామకృష్ణ చెరుకూరి, వెంకట్ పుసులూరి, కిరణ్ బసన, ఆకాంక్ష తలపనేని, యషశ్రీ పట్నాల క్రియాశీలక పాత్ర పోషించారు. తమ అమూల్య సమయాన్ని వెచ్చించి విలువైన జ్ఞానాన్ని పంచిన యోగాచార్య సి.హెచ్. కొండారెడ్డి గారికి, ఉత్సాహంగా పాల్గొన్న ప్రవాస తెలుగువారందరికీ తానా న్యూ జెర్సీ టీమ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది. "మీ ఆరోగ్యం పట్ల మీకున్న శ్రద్ధే మా కార్యక్రమాలకు ప్రోత్సాహం" అంటూ నిర్వాహకులు పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**



# TANA NJ Team is conducting a CPR & AED TRAINING PROGRAM

**Trainer:Chief Al Low-Beer**

**Date : Sunday May 31st 2026 | Time: 1:00 PM EST**

SCAN QR CODE FOR REGISTRATION

**Venue : Kendall Park First Aid and Rescue Squad 121 New RdKendall Park, NJ 08824**

**Hands-On CPR Training | AED Usage & Safety Techniques**

**Registration : https://events.tana.org/event/tana-nj-cpr**

**Dr. NAREN KODALI**
President

**SRINIVAS LAVU**
EVP

**RAJA KASUKURTHI**
Treasurer

**SUDHEER CHAND NAREPALUPU**
RR New Jersey

**SAI BOLLINENI**
Community Services Coordinator

**SRINIVAS CHERUKURI**
Youth Coordinator

**SRINIVAS ORUGANTI**
Foundation Treasurer

**SATISH MEKA**
Foundation Trustee

**PRAVEEN KALVAKOLLU,** NJ TANA Cares Coordinator, (917) 656 - 4607


# తానా విల్ అండ్ ట్రస్ట్ విజయవంతం




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ టీమ్ తాజాగా నిర్వహించిన విల్ అండ్ ట్రస్ట్ కార్యక్రమానికి అద్భుత స్పందన వచ్చింది. కుటుంబానికి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని తానా మిడ్ అట్లాంటిక్ టీమ్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మందికి పైగా కుటుంబాలు తమ విల్ అండ్ ట్రస్ట్ పత్రాలను తమ భవిష్యత్తుకు భద్రత కల్పించుకోవడంతో పాటు తమ సంతతి వారికి ఉపయోగపడేలా చేసుకున్నాయి. ఎస్టేట్ ప్లానింగ్ ప్రాముఖ్యతపై కూడా ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. విల్ మరియు ట్రస్ట్ వంటి ముఖ్యమైన పత్రాలను కలిగి ఉండటం ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం ద్వారా చాలామందికి తెలిసింది. ఈ కార్యక్రమం ద్వారా తానా టీమ్ నిపుణుల సలహాలు, ఉచిత నోటరీ సేవలు, ఉచిత డాక్యుమెంట్ ప్రింటింగ్, ఇతరత్రా సేవలను అందజేసింది.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి తమ మార్గదర్శకత్వాన్ని, నిరంతర సహకారాన్ని అందించిన తానా నాయకత్వ బృందానికి తానా మిడ్-అట్లాంటిక్ టీమ్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపింది. తానా ప్రెసిడెంట్ డాక్టర్ నరేన్ కొడాలి, తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్-అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి ఫణి కంతేటి, తానా బెనిఫిట్స్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు, కమ్యూనిటీ సర్వీస్ కోఆర్డినేటర్ సాయి బొల్లినేని తదితరులు ఈ కార్యక్రమ విజయవంతానికి సహకరించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన చుగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఓస్టన్, తనిష్క్ యుఎస్ఎ, స్ప్రింగ్ ఈగిల్స్ సంస్థలకు ఇతరులకు తానా మిడ్-అట్లాంటిక్ టీమ్ ధన్యవాదాలు తెలియజేసింది.





ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
TANA
Our Youth are Our Heritage
Est:1977
www.tana.org
TANA SPORTS
TANA MID ATLANTIC
WOMEN'S
THROWBALL-2026
JUNE 13TH 2026
TIME 8AM EST
WINNER
WILL GET
THROPHIES AND
CASH PRIZES
Event location :
Lower Perkiomen Valley Park
101 New Mill Road
Norristown, PA 19403, USA
REFRESHMENTS PROVIDED
REGISTRATION
CLOSES JUNE 1st
https://tinyurl.com/2tbrvya4
Scan for Registration
TANA Mid Atlantic Team
Contact : phillytana@gmail.com | (610) 620 - 4135
Grand Sponsor
EXPERIOR
FINANCIAL GROUP INC
TANISHQ
USA
CHUGH FINANCIAL SERVICES
ENSURING HAPPIEST RETIREMENT LIFE
WWW.CHUGH-FIN.COM
OAKSTON
ASPIRING EAGLES
ONE-STOP-SHOP
Health, Wealth, Insurance and Retirement
UDAY SUNKARA 203 297 3077
Srinivas Chennareddy
Sr. Mortgage Loan Officer

# అట్లాంటాలో ఇరవై టీములతో ఆసక్తిగా సాగిన తానా వాలీబాల్ టోర్నమెంట్



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అట్లాంటా విభాగం ఆధ్వర్యంలో మే 16, 2026న జార్జియాలోని రోస్వెల్‌లో ఉన్న డాన్ వైట్ మెమోరియల్ పార్క్‌లో తానా అట్లాంటా వాలీబాల్ టోర్నమెంట్‌కు కమ్యూనిటీ నుండి అద్భుతమైన స్పందన లభించింది. ఈ టోర్నమెంట్‌లో 20 టీమ్‌లు ఉత్సాహంగా పాల్గొనడంతోపాటు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఆడటం అందరినీ ఆకట్టుకుంది.



ఈ టోర్నమెంట్‌లో హైలైట్‌గా నిలిచిన అంశం... 10 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలు తమ తల్లిదండ్రులతో కలిసి ఒక టీమ్‌గా నిలిచి, అనుభవజ్ఞులైన జట్లతో తల పడటం విశేషంగా ఆకట్టుకుంది. వారి ఆత్మవిశ్వాసం, సమష్టి కృషి మరియు పోటీతత్వం అక్కడ ఉన్న ప్రతి ఒక్కరినీ వారి ఆటను ఆసక్తిగా తిలకించేలా చేసింది. ఈ టోర్నమెంట్‌ను ఇంత విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన నిర్వాహకులు, వాలంటీర్లు, ఆటగాళ్లు, స్పాన్సర్లు మరియు వీక్షకులకు తానా నాయకత్వం తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

ఈ టోర్నమెంట్ నిర్వహణలో తమను ప్రోత్సహించడంతోపాటు, మద్దతును అందించిన తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ప్రెసిడెంట్ ఎలక్ట్ శ్రీని లావుకు నిర్వాహకులు ధన్యవాదాలు చెప్పారు. ఈ టోర్నమెంట్‌ను




నరేన్ నల్లూరి చక్కటి సమన్వయంతో అద్భుతంగా నిర్వహించారు. తానా రీజినల్ రిప్రజెంటేటివ్ శేఖర్ బి కొల్లు, ఫౌండేషన్ ట్రస్టీ మధుకర్ యార్లగడ్డ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ భరత్ మద్దినేని, సునీల్ దేవరపల్లి (సోషల్ వెల్ఫేర్ కోఆర్డినేటర్) ఈ టోర్నమెంట్ విజయవంతానికి సహకరించారు. స్థానిక తానా నాయకులు శ్రీనివాస్ ఉప్పు, వినయ్ మద్దినేని, అనిల్ యలమంచిలి, మురళి బొడ్డు, కోటి కందిమళ్ల, చైతన్య కొర్రపాటి, బాబీ, కార్తీక్ గుమ్మడి, శ్రీ హర్ష యెర్నేని, మరియు శివ నాగ తదితరులు కూడా ఈ టోర్నమెంట్ విజయానికి కృషి చేశారు.







## విజేతలు-రన్నరప్ జట్లు

ఛాంపియన్స్ లీగ్ డివిజన్ పోటీల్లో విజేతగా అట్లాంటా స్పైకర్స్ (కెప్టెన్ జాకబ్) నిలిచారు. రన్నరప్ ఫీల్డ్‌స్టోన్ (కెప్టెన్ అరవింద్) టీమ్, మూడో స్థానంలో హిట్మెన్ (కెప్టెన్ కార్తీక్ గుమ్మడి) టీమ్ నిలిచింది.

ప్రీమియర్ లీగ్ డివిజన్ పోటీల్లో విజేతగా టిఎన్‌టి (కెప్టెన్ రామ్‌జీ) నిలిచింది. రన్నరప్‌గా ఈజీపాస్ 2 (కెప్టెన్ బాల్కి) టీమ్, మూడో స్థానంలో గద్దె క్యాపిటల్స్ (కెప్టెన్ మథన్) నిలిచింది.

ఈ ఈవెంట్ లైవ్ ఆన్‌లైన్ కవరేజ్ మరియు రియల్ టైమ్ టోర్నమెంట్ అప్‌డేట్‌లను బాబీ ముఖర్జీ వేములపల్లి చక్కగా నిర్వహించారు. ఈ కమ్యూనిటీ







కార్యక్రమానికి అండగా నిలిచి, క్రీడలను ప్రోత్సహించిన స్పాన్సర్లు మురళి సుంకర (విపిఆర్ రియల్టర్), సంకీర్త్ పడాల (గూస్‌హెడ్ ఇన్సూరెన్స్), బాబీ (జిపిఎస్ కిడ్స్), సాయిబాబు మద్దినేని (ఫైనాన్షియల్ అండ్ మార్ట్‌గేజ్ ఎక్స్‌పర్ట్), మరియు దేశీ డిస్ట్రిక్ట్‌లకి హృదయపూర్వక ధన్యవాదాలను నిర్వాహకులు తెలియజేశారు.



ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# NJ Pickleball TOURNAMENT



**Event Date : Sunday May 31st 2026**
**Time : 8:00 AM EST**

**Location: Fords Park Pickleball Courts**
**451 King Georges Rd**
**Fords, NJ 08863**

SCAN QR CODE FOR REGISTRATION



REGISTRATION FEE **$50**

| WINNER PRIZE | RUNNER-UP PRIZE | Second Runner-up Prize |
|---|---|---|
| $500 | $250 | $150 |

Registration Link: https://events.tana.org/event/nj-pickleball

**Dr. NAREN KODALI**
President

**SRINIVAS LAVU**
EVP

**RAJA KASUKURTHI**
Treasurer

**SUDHEER CHAND NAREPALUPU**
RR New Jersey

**SIVA CHAVA**
Sports Coordinator

**SRINIVAS CHERUKURI**
Youth Coordinator

**SRINIVAS ORUGANTI**
Foundation Treasurer

**SATISH MEKA**
Foundation Trustee

PROGRAM COORDINATORS

**HARI BABU GANGAVARAPU**
NJ Sports Coordinator
(302) 750 - 3101

**PRAVEEN KALVAKOLLU**
NJ TANA Cares Coordinator
(917) 656 - 4607

**RAVI MACHERLA**
NJ TEAMSquare Chair
(732) 429 - 4409

# తెలుగు టైమ్స్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్

## తానా సభ్యులకు, శ్రేయోభిలాషులకు నమస్కారం!

గత 23 సంవత్సరాలుగా తెలుగు కమ్యూనిటీ కి మీడియా సేవలు అందిస్తున్న తెలుగు టైమ్స్, గత నాలుగు సంవత్సరాలుగా తెలుగు ఎంట్రెప్రెన్యూర్‌ల కోసం అవార్డ్‌ల కార్యక్రమం ప్రారంభించిందని మీలో చాలామందికి తెలుసు. 23 ఏళ్ల క్రితం తెలుగు వారికి ఒక తెలుగుపత్రిక అవసరం అని మీ కోసం తెలుగు టైమ్స్ వచ్చింది. అలాగే పెరుగుతున్న తెలుగు బిజినెస్ కమ్యూనిటీ కోసం 2023లో తెలుగు టైమ్స్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ ప్రారంభించి వివిధ క్యాటగిరీలలో బిజినెస్ చేస్తూ ఉన్న ఇంటర్ప్రెన్యూర్స్‌ని గుర్తించి, వారి ప్రతిభకు చేసే సత్కారమే ఈ కార్యక్రమం. ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ పార్టనర్‌గా వచ్చినందుకు తానాకు ధన్యవాదాలు.

2023లో శాన్‌హోసే, కాలిఫోర్నియాలో, 2024లో డల్లాస్, టెక్సాస్‌లో, 2025లో న్యూ జెర్సీ, ఎన్‌జెలో ఈ కార్యక్రమం చేయడంలో ప్రధాన లక్ష్యం అన్ని ప్రాంతాల వారికి పరిచయం చేయడమే.

ఈ మూడు సంవత్సరాలలో 12 పట్టణాల నుంచి, 20 క్యాటగిరిల నుంచి 33 మంది ఈ అవార్డును స్వీకరించారు. ాఱఅనెవస×అ లో వారి వివరాలు పరిశీలిస్తే వారి గొప్పతనం తెలుస్తుంది.

ఈ సంవత్సరం జులై 25 వ తేదీన వాషింగ్టన్ డీసీలో జరిగే ఈ అవార్డ్‌ల పండుగలో మీ కంపెనీ / లేదా మీకు తెలిసిన వారి కంపెనీ పాల్గొనాలి అంటే వెంటనే కంపెనీ వివరాలతో నామినేషన్స్ పంపాలి. అది తప్పనిసరి. ఈ కార్యక్రమం టివి9 యుఎస్‌ఎలో ప్రసారం అవుతుంది.

మీ స్పందన కోసం, సలహాలు, సూచనలు కోసం తెలుగు టైమ్స్ ఎదురుచూస్తోంది.

మీ నామినేషన్స్ లేదా రిఫరెల్స్‌ను పంపటానికి, మా అవార్డ్స్ వెబ్‌సైటును చూడండి–

**https://businessawards.telugutimes.net**

Following the significant success of

TTBEA '2023 SAN JOSE

TTBEA '2024 DALLAS

TTBEA '2025 NEW JERSEY

AERO VILLAS

AASRITHA INFRA PROJECTS

*Presents*



Telugu Times

# BUSINESS EXCELLENCE AWARDS 2026

**July 25, 2026**
**Washington DC**

Exclusive Media Partner

TV9 తెలుగు | TV9 తెలుగు USA

Organizing Partner

Community Partner

TANA | ATA | NATS | TTA | GTA | MATA | Telangana Development Forum

For Sponsorships and Nominations, please visit

**https://businessawards.telugutimes.net**


# తానా ప్రపంచ సాహిత్యవేదిక 6వ వార్షికోత్సవం

తానా సంస్థ సాహిత్య విభాగం 'తానా ప్రపంచ సాహిత్యవేదిక' ఆధ్వర్యంలో 'నెల నెలా తెలుగు వెలుగు' పేరిట ప్రతినెలా ఆఖరి ఆదివారం అంతర్జాతీయ అంతర్జాల దృశ్యసమావేశాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. "సరిగ్గా తెలుగు పలుకు: అర్థం -- అనర్థం--అపార్థం" అనే అంశంపై ఏప్రిల్ 26, ఆదివారం నాడు జరిగిన 91వ అంతర్జాల దృశ్య సమావేశంతో ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 6వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది.

తానా ప్రపంచసాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ, ఆరు సంవత్సరాల క్రితం ప్రజాకవి వంగపండు ప్రసాదరావు తన కళా కారుల బృందంచే జానపద గాన, నృత్య కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా ప్రారంభించి అప్పటినుండి ఇప్పటి వరకు స్త్రీవాద సాహిత్యం, దళిత సాహిత్యం, ముస్లిం, మైనారిటీ సాహిత్య అంశాలతో సహా అనేక కార్యక్రమా లతో, వందలమంది సాహితీ ప్రముఖులతో ప్రతి నెలా ఆఖరి ఆదివారం అంతర్జాల దృశ్య సమావేశాలు నిర్వ హిస్తున్నామన్నారు. సాహిత్యవేదిక ఆధ్వర్యంలో పద్మశ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి సమగ్ర సాహిత్యాన్ని వారి కుటుంబసభ్యుల సహకారంతో ముద్రించడం, అలాగే నిలువెత్తు సిరివెన్నెల కాంస్య విగ్రహాన్ని అనకాపల్లి నగరంలో ఆవిష్కరించడం, జానపద కవిబ్రహ్మ కొసరాజుగారి సర్వలభ్య సాహిత్యాన్ని మనసు ఫౌండేషన్ సహకారంతో ముద్రించి ఆవిష్కరించడం మా అదృష్టం అన్నారు. కేవలం ముద్రించడమేగాక ఉభయ తెలుగు రాష్ట్రాలలో అన్ని విశ్వవిద్యాలయాలకు, ప్రముఖమైన గ్రంథాలయాలకు కానుకగా అందజేశామన్నారు. ఈ సాహితీ ప్రయాణంలో సహకరించి ప్రోత్సహిస్తున్న తానా నాయకత్వానికి, వివిధ ప్రసారమాధ్యమాలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈనాటి అంశం చాలా ముఖ్యమైనది. మన నిత్యజీవితంలో అనాలోచితంగా దొర్లే తప్పులను సరిజేసుకోక పోతే అవే తప్పులతో మన తెలుగు భాష సంకరం అయ్యే ప్రమాదం ఉందన్నారు.

ఉదాహరణకు: అక్షింతలు కాదు--'అక్షతలు'; అనుయాయుడు కాదు--'అనుయాయి'; ఆధునీకరణ కాదు--'ఆధునికీకరణ'; ఆశీస్సులు కాదు--'ఆశిస్సులు'; సభకు ఆహ్వానింపబడిన వారు అనే అర్థంలో వాడవలసినది ఆహ్వానితులు కాదు--'ఆహుతులు' అనేది సరైన పదం; ఇష్టాగోష్టి కాదు--'ఇష్టగోష్టి'; ఉపాధ్యాయురాలు కాదు--'ఉపాధ్యాయ' లేదా "ఉపాధ్యాయి" అనేవి సరైన పదాలు. కోటానుకోట్లు కాదు--'కోట్యనుకోట్లు'; తక్షణం కాదు-"తత్‌క్షణం'; తేజోవంతుడు కాదు-'తేజస్వంతుడు'; దీర్ఘకాలిక కాదు-'దైర్ఘకాలిక'; దురదృష్టకరం కాదు-'దురదృష్టం'; నటప్రపూర్ణ కాదు-'నటనప్రపూర్ణ'; పునరావృతం కాదు-'పునరావృత్తం'; పృచ్ఛకుడు కాదు-'ప్రచ్ఛకుడు'; ప్రతిష్టాత్మకమైన-'ప్రతిష్టాకరమైన'; ప్రప్రథంకాదు-'సర్వప్రథం'; మధ్యంతర కాదు-'మధ్యాంతర'; వ్యవస్థాపక దినం కాదు-'వ్యవస్థాపన దినం'; సంస్కృతీ సంప్రదాయాలు, సంస్కృతీవైభవం కాదు- 'సంస్కృతి సంప్రదాయాలు', 'సంస్కృతివైభవం' అనేవి సరైన పదాలు అన్నారు. ఈ అంశంపై కొన్ని రచనలు వచ్చి నప్పటికీ ప్రముఖ రచయిత డా. రవ్వా శ్రీహరి వ్రాసిన 'వాడుక తెలుగులో అపప్రయోగాలు' పుస్తకంలో చాలా విషయాలు వివరించారు అన్నారు.

తానా పూర్వాధ్యక్షులు లావు అంజయ్య చౌదరి మాట్లాడుతూ, ఆరు సంవత్సరాలగా ప్రతినెలా క్రమం తప్పకుండా ఎంతో చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్న తానా పూర్వాధ్యక్షులు, తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర, సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్‌ల కృషి కొని యాడదగ్గది అన్నారు. ఈ సాహిత్య కార్యక్రమాలుకేవలం




తానా సంస్థకు ఒక కలికితురాయిగానే గాకుండా, విశ్వవ్యాప్తంగా ఉన్న సాహిత్యాభిమానుల ప్రశంసలు అందుకుంటున్నాయన్నారు. తెలుగు చాలా సుందరమైన భాష, శతాబ్దాలుగా ఎంతోమంది పండితులు, కవులు, రచయితలు, రచయిత్రులు సృష్టించిన సాహిత్యం మన తెలుగు వైభవానికి కారణం. ఇంతటి విలువైన సంపదను కాపాడుకోవడం మన అందరి బాధ్యత. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు తెలుగు భాషామాధుర్యాన్ని చిన్నప్పటినుండే అందజేయాలన్నారు. తెలుగు మాటలు వ్రాసేటప్పుడు జాగ్రత్త వహించకపోతే అపార్థాలకు దారి తీస్తాయి.

ఉదాహరణకు: వేడి తేనీరు--వేడితే నీరు; రాయడం అంటే తలకు నూనె రాసుకోవడం లాంటి సందర్భంలో వాడాలి. వ్రాయడం అంటే కవిత వ్రాశారు అన్న సందర్భంలో వాడాలి. కాని ఇప్పుడు అన్నీ కలగాపులగం అవుతున్నాయి. ఇప్పుడు భాషపట్ల జాగ్రత్త వహించకపోతే తప్పుల తడక భాష బావితరాలకు అందించినవారం అవుతాము అన్నారు.

పత్రికారచయితగా నాల్గు దశాబ్దాలకు పైగా అనుభవం గడించిన ఈనాడు (ఆంధ్రప్రదేశ్) దినపత్రిక సంపాదకులు ఎం. నాగేశ్వరరావు ఈ సాహిత్య సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ, ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలు ఇలాంటి అంశాలపై నిర్వహించాల్సిన సమావేశాలను తానా ప్రపంచ సాహిత్యవేదిక గత ఆరు సంవత్సరాలగా క్రమం తప్పకుండా నిర్వహించడం విశేషం. తానా ప్రపంచ సాహిత్యవేదికకు షష్ఠిపూర్తి శుభాకాంక్షలు, సాహిత్యవేదిక నిర్వాహకులు డా. తోటకూర ప్రసాద్ మరియు వారి బృందానికి అభినందనలు అన్నారు.

'షష్ఠిపూర్తి' అంటే ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం, 'షష్టిపూర్తి' అంటే 60 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం. ఒక చిన్న అక్షరం అర్థంలో ఎంతో మార్పు తీసుకువస్తుంది, కనుక ఏ సందర్భంలో ఏమి వాడుతున్నామో జాగ్రత్త వహించాలి అన్నారు.

అలాగే -- 'అర్థం' అంటే ధనము లేదా భావము; 'అర్ధము' అంటే సగభాగం. 'అడుగు' అంటే సందర్భాన్ని బట్టి దాని భావం మారుతూ ఉంటుంది. అడుగు అంటే -- ఏదైనా కావాలని అడగడం లేదా 12 అంగుళాల కొలమానం, లేదా అడుగు భాగం. ఇలా ఒక పదానికి ఎన్నో నానార్థాలుంటాయి. మన బంధుత్వాలకు తెలుగు భాషలో 52 దాకా వివిధ రకాల పేర్లున్నాయి. ఇంత వైవిధ్యం మరే ఇతర భాషలలోను కానరాదు. ఇలాంటి

సొగసైన భాషను కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపైన ఉంది. బ్రిటష్ పాలనలో మన తెలుగు పేర్లు వారికి పలకడానికి కష్టంగా ఉండడంవల్ల కొన్నింటిని సంకరం చేశారు.

ఉదాహరణకు: కర్నూలు -- కుర్నూల్ (Kurnool)గా, కడప -- కుడప (Cuddapah)గా, పూళ్ల -- (Pulla) పుల్లగా, బ్రహ్మపుత్ర -- (Berhampur) బరంపురంగా, సామర్లకోట -- (Samalkot) సామల్కోట్‌గా, భువనగిరి -- (Bhongir) భోన్గిర్‌గా, నర్సాపురం -- (Narsapur) నర్సపూర్‌గా, అనంతపురం (Anantapur) అనంటపూర్‌గా, గుత్తి -- (Gooty) గూటీగా పదభ్రంశం అయ్యాయి. కాని ఆ పదాలను సరిచేసుకోకుండా మనం అలాగే కొనసాగించడం శోచనీయం.

అయితే బ్రిటిష్ కాలంలో మన తెలుగుభాష, సాహిత్యాలకు సి.పి. బ్రౌన్, కల్నల్ మెకన్జీల లాంటి అధికారులు చేసిన మేలును కూడా మనం గుర్తించు కోవాలి. బ్రౌన్ కృషి వల్లే ప్రజాకవి వేమన సాహిత్యం, మనుచరిత్ర, వసుచరిత్ర వంటి ప్రాచీన కావ్యాలు వెలుగులోకి వచ్చాయి. నిత్యజీవితంలో మనం ఎన్నో పదాలు తెలియకుండా తప్పుగా మాట్లాడుతూంటాము. ఉదాహరణకు: పాట్నా కాదు -- పట్నా; షిమ్లా కాదు -- సిమ్లా; అమీర్‌ఖాన్ కాదు -- ఆమిర్ ఖాన్, బాలాసోర్ కాదు -- బాలేశ్వర్, మోడి కాదు -- మోదీ. మన పదాలను మనం సరిచేసుకుని ముందుకు సాగడం ముఖ్యం, అలాగే మాండలికాలను కూడా ఆదరించాలి. ప్రాంతాలు మారేకొద్దీ వస్తువుల పేర్లు మారుతూ ఉంటాయి. గోంగూర -- పుంటి కూర -- గోగాకు; వేరుశనగకాయలు -- శనక్కాయలు -- శెనిగ్గాయిలు, బుడ్డలు -- పల్లీలు. ఇదంతా మన తెలుగు సంపద, వీటిని పరిరక్షించుకోవడం మన బాధ్యత. ఉన్న పదాలు మరుగున పడిపోకుండా కాపాడుకోవడంలో, క్రొత్త పదాలను సృష్టించడంలో, తెలుగు నిఘంటువుల నిర్మాణంలో ఈనాడు సంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ రామోజీరావుగారి కృషి అభినందనీయం. మన అమ్మ మనకు ఎంత ముఖ్యమో, మన తల్లిభాష కూడా మనకు అంతే ముఖ్యం అని అందరూ భావించిననాడే మన భాష మనగల్గుతుంది అని ఎం. నాగేశ్వరరావు తెలియజేశారు.

పత్రికారచయితగా సుదీర్ఘమైన అనుభవం గడించిన, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ అధికార భాషాసంఘం అధ్యక్షులు పూల విక్రం ఈ సభలో గౌరవ అతిథిగా పాల్గొని తన హోదాలో ప్రభుత్వ పరిపాలనలోను, నామ ఫలకాలపై, ఉత్పాదక వస్తువులపై తెలుగు ఉండేటట్లు తన వంతు కృషి చేస్తున్నానని అన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ బస్‌ల పై కూడా ఆంగ్లం బదులు ఎక్కువగా తెలుగు వాడేటట్లు సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటున్నా మని తెలియజేశారు. అందరి సూచనలు, సలహాలతో పరిపాలనా భాషగా తెలుగు ఎక్కువగా వాడకంలో ఉండేటట్లు చేయడమే తన ధ్యేయం అన్నారు.

కొంతమంది రచయితలు వ్రాసేటప్పుడు కూడా చాలా పదాలు తప్పుగా వ్రాయడం చూస్తూ ఉంటాం. ఉదాహరణకు: హావభావాలు -- హావబావాలుగా; అభివృద్ధిని -- అభివృద్ధిగా వ్రాయడం; 'కళ' వ్రాయ వలసినచోట 'కల' అని వ్రాయడం; వాణిని -- వానిగా; కరచాలనం -- ఖరచాలనంగా; విలేకరిని -- విలేఖరిగా ఇలా తరచుగా దొర్లే దోషాలను సరి చేసుకోవాలి అన్నారు. పూర్వ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు తెలుగు భాషాభిమాని. తెలుగు వాడకానికి ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేవారని, ఎన్నో ప్రభుత్వ పథకాలకు చక్కని తెలుగు పేర్లు ఏరి కోరి పెట్టేవారన్నారు. అలాంటి రోజులు మరలా తిరిగి రావాలన్నారు. తెలుగుభాష, సాహిత్య వికాసాల కోసం తానా సంస్థ ఏళ్ల తరబడి చేస్తున్న కృషి ఎంతో ప్రశంసనీయం అన్నారు.

శిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖ నటుడు, వక్త, సంగీతావధాని డా. మీగడ రామలింగస్వామి మాట్లాడుతూ తెలియక తప్పుగా వ్రాయడం ఒక

విషయం అయితే బాగా చదువుకున్నవాళ్లు, రచయితలు కూడా తెలుగును అక్షరదోషాలతో వ్రాయడం విచార కరం అన్నారు. ఉదాహరణకు: 'బాధ' ను భాదగా; 'బేదం' ను భేదంగా; 'బాధ్యత' ను భాధ్యతగా వ్రాస్తూంటారు. సరి చేసుకోవలసిన అవసరం ఉంది. నిరసన అని వ్రాయవలసిన చోట నిరశన అని; నిరశన అని వ్రాయవలసిన చోట నిరసన అని వాడుతూంటారు. రెండింటికీ తేడా ఉంది. 'నిరసన' అంటే అసమ్మతి. 'నిరశన' అంటే నిరాహారదీక్ష అని గమనించాలి. సభలలో మాట్లాడేటప్పుడు 'సభికులకు' స్వాగతం అంటారు, సభికులు అనకూడదు. సభికులు అంటే జూదగాళ్లు అని అర్థం. 'సభాసదులు' అనేది సరైన పదం. విదాత కాదు -- విధాత; సబాధ్యక్షులు కాదు -- సభాధ్యక్షులు; బారసాల కాదు -- 'బాలసారె'; స్వాంతనము కాదు 'సాంత్వనము'; అంబోధి కాదు -- 'అంభోది; అశ్రుతాంజలి కాదు -- 'అశ్రునివాళి'. పజ్యాలు కాదు -- 'పద్యాలు'; అలాగే ఒకే రకంగా ధ్వనించే పదాల పట్ల జాగ్రత్త వహించాలి.

ఉదాహరణకు: 'దామము' అంటే దారం; 'ధామము' అంటే కాంతి; 'అనలం' అంటే అగ్ని; 'అనిలం' అంటే గాలి; 'కంది' అంటే కంది పంట; 'కంధి' అంటే సముద్రం; 'స్వజనం' అంటే తోటి ప్రజలు; 'శ్వజనం' అంటే కుక్కల గుంపు. పేర్ల విషయానికొస్తే -- 'మల్లికార్జునరావు' అని వ్రాయాలి -- మల్లి ఖార్జునరావు కాదు; మల్లేశ్వరరావు కాదు --'మల్లీశ్వర రావు'; కోటేశ్వరరావు కాదు -- 'కోటీశ్వరరావు'; శివన్నారాయణ కాదు-- 'శివనారాయణ'; సత్యన్నారాయణ కాదు --'సత్యనారాయణ' అని వ్రాయాలి అన్నారు డా. మీగడ.

ప్రముఖ మానసిక వైద్య నిపుణులు, తెలుగు సాహిత్యాభిమాని డా. కర్రి రామారెడ్డి తన దృష్టిలో ఉన్న కొన్ని తెలుగు పదాలను ఉటంకించారు. శాఖా హారం కాదు -- 'శాకాహారం'; ఆష కాదు -- 'ఆశ', తుఫాను కాదు -- 'తుపాను'. 'సన్నాసి' అంటే -- ఎందుకూ పనికిరాని వాడు, "సన్యాసి" అంటే సన్యాసాశ్రమంలో ఉన్నవాడు. కొన్ని పదాలు మనం సరిగ్గా వాడితే వింతగా ఉంటాయి. ఉదాహరణకు: వేలుకు సరైన రూపం -- 'వ్రేలు'; గుడ్డుకు సరైన రూపం 'గ్రుడ్డు'; మోకరిల్లుకు సరైన రూపం -- 'మ్రోకరిల్లు'. కాని మనం తరచూ వ్యావహారిక పదాలనే వాడుతూంటాము. ప్రాంతాలను బట్టి కొన్ని పదాలకు అర్థాలు మారుతూ కొన్ని ప్రాంతాలలో అవి తప్పు పదాలవుతాయి. ఉదాహరణకు: 'దొబ్బేయడం' -- అంటే దొంగతనం చేయడం; 'ముండలు' అంటే శిరోముండనం చేయించుకున్నవారు; 'దిగులవుతుంది' అంటే ఒకచోట 'బాధ'గా ఉన్నదనే అర్థంలో, మరోచోట 'భయం' అనే అర్థంలో వాడతారు. సామాన్య ప్రజల మాటల నుండి కూడా మనం క్రొత్త పదాలను నేర్చుకోవచ్చు అన్నారు.



ఉదాహరణకు: నా దగ్గరకు వచ్చే రోగులు నా మెడలో ఉండే సెతస్కోప్‌కు 'గుండె మాను' అని పేరు పెట్టారు అన్నారు.

డా. కర్రి మాట్లాడుతూ వైద్యకళాశాల విద్యకు వరకు తన విద్యాభ్యాసం అంతా తెలుగు మాధ్యమంలోనే జరిగిందని, విశిష్టమైన తెలుగుభాష అంటే తనకు ఎంతో మక్కువ అని తమిళనాడులో 'కాంతి' అని వ్రాయ వలసినా, 'గాంధి' అని వ్రాయవలసినా 'కాంతి' అనే వ్రాస్తారు. వారికి గ అనే అక్షరం ఉండదు అన్నారు. తెలుగు సుందరమైన భాష అన్నారు.


విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖ శతావధాని డా. బులుసు అపర్ణ మాట్లాడుతూ, తానా ప్రపంచ సాహిత్యవేదిక ద్వారా ప్రతి నెలా విభిన్న సాహిత్య కార్యక్రమాలతో గత ఆరు సంవత్సరాలుగా అంతర్జాల సమావేశాలు నిర్వహించడం ఒక చరిత్ర, అభినంద నీయం అంటూ ఈనాటి అంశం చాలా అవసరం అయినది అన్నారు. తల్లిదండ్రులు భక్తిపూర్వకంగా తమ పిల్లలకు పేర్లు పెట్టేటప్పుడు ఆలోచించకుండా పెట్టేస్తున్నారు. ఉదాహరణకు: 'వేంకటాచలపతి' పేరు చలపతిగా పెట్టడం వల్ల దాని అర్థమే మారిపోతుంది. అచలపతి అంటే కదలకుండా స్థిరంగా ఉండేది, కాని చలపతి అనే పెట్టడం వల్ల స్థిరంగా లేకుండా ఎప్పుడూ కదిలేది అని అర్థం వస్తుంది. అలాగే -- సాంబశివ మూర్తి, సత్యనారాయణ మూర్తి, నరసింహమూర్తి లాంటి పేర్లు పూర్తిరూపంలో వాడుకలో లేక అందరూ మూర్తులు గానే మిగిలిపోతున్నారు. కేవలం మూర్తి అని పిలవ బడడంవల్ల వారు నిజానికి ఏ దైవ మూర్తో తెలియకుండా అందరూ విగ్రహాలుగానే మిగిలిపోతున్నారు. అలాగే -- సాంప్రదాయం కాదు -- 'సంప్రదాయం'; సంప్రదాయం తర్వాత ఏదైనా పదం కలిపితే అప్పుడు సాంప్రదాయ అని వాడవచ్చును.

ఉదాహరణకు: సాంప్రదాయబద్ధమైన వస్త్రధారణ; హార్థిక కాదు -- 'హార్దిక'; ఆర్దిక కాదు -- 'ఆర్థిక'; భాష్పవాయువు కాదు --'బాష్పవాయువు'; భాష్పాంజలి కాదు -- 'బాష్పాంజలి'.

అలాగే కొన్ని పదాలు అనాలోచితంగా వాడే స్తుంటాం. ఉదాహరణకు: శుద్ధతప్పు అనకూడదు. శుద్ధ తప్పు అనేది వైరి సమాసం. 'శుద్ధ దోషం' లేదా 'బొత్తిగా తప్పు' అనవచ్చును. 'పండిత మాన్యులు' అంటే పండితులచే గౌరవింపబడేవారు --'పండితంమన్యులు' -- తమకు తామే పండితులము అని భావించుకునే వారు; 'విద్యార్ది' అని వాడకూడదు -- విద్యార్ది అంటే అరజ్ఞానం అభ్యసించే వాడు. 'విద్యార్థి' అంటే విద్యను అభ్యసించే వాడు. 'సమయాభావం లేకపోవడం' వల్ల సభను ముగిస్తున్నాం అంటారు. సమయాభావం అంటే సమయం లేకపోవడంవల్ల గనుక సమయాభావం వల్ల అని అనాలి. 'కడుపు మంట' అసూయ అనే అర్థంలో వాడాలి. 'కడుపులో మంట' అనారోగ్యం అనే సందర్భంలో వాడాలి. వయోపరిమితి కాదు -- "వయఃపరిమితి"; 'మదురాదిపతి', 'మదుర మీనాక్షి' కాదు -- 'మధురాధిపతి', 'మధుర మీనాక్షి' అనేవి సరైన పదాలు; పండగ కాదు -- 'పండుగ'; మనవడు కాదు -- 'మనుమడు'; స్త్రీ పండితుల నుద్దేశించి 'పుంభావ సరస్వతి' అని అనకూడదు. పుంభావ సరస్వతి అంటే పురుష రూపంలో ఉన్న సరస్వతి అని అర్థం. 'ఫుల్లకుసుమిత' అనాలి పుల్లకుసుమిత కాదు.

తానా ప్రపంచ సాహిత్యవేదిక సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ-- ఈ సాహిత్య వేదిక ఆవిర్భావం నుండి అన్ని కార్యక్రమాలలో భాగం కావడం చాలా సంతోషం అని, ఇప్పటివరకు 90కి పైగా సాగిన సాహిత్య కార్యక్రమాలు సాహిత్య పరిశోధక విద్యార్థులకు ఉపకరించే అంశాలుగా మారడం ముదావహం అన్నారు.

ఈ నాటి కార్యక్రమంలో పాల్గొన్న అతిథులందరూ చేస్తున్న కృషి ఎంతో అభినందిచదగ్గ విషయం, కార్యక్రమ నిర్వహణలో తోడ్పడిన తానా కార్యవర్గ సభ్యులకు, ప్రసారమాధ్యమాలకు, అతిథులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA MID ATLANTIC
Blood Drive
Grand Sponsor
SPRUCE INFOTECH
Date : Sunday, May 31, 2026
Time : 8:00 AM - 1:00PM
1 E Uwchlan Ave, Suite 108, Exton
Prepare to donate
Eat well and Hydrate
Bring a Photo ID
Feel good & symptom free
Must be 17+ or 16 with parental consent form
Meet minimum weight requirements
Blood Bank of Delmarva
https://tinyurl.com/2tbrvya4
Scan for Registration
TANA Mid Atlantic Team
Contact : phillytana@gmail.com | (610) 620 - 4135
Premium Sponsor
Prasad Kunarapu
Licensed PA Realtor®
941 N Providence Rd
Media, PA 19063 (HQ)
Cell: 484.868.0741
Email: prasadkrealtor@gmail.com
Web: www.teslarealtygroup.com
TESLA REALTY GROUP
1.844.TESLA.RG
TANISHQ USA
CHUGH FINANCIAL SERVICES
WWW.CHUGH-FIN.COM
OAKSTON
ASPIRING EAGLES
ONE-STOP-SHOP
Health, Wealth, Insurance and Retirement
UDAY SUNKARA 203 297 3077
REAL PROPERTY MANAGEMENT
VARANASI
Ravi Varanasi
Buy . Sell . Lease . Manage . Invest
Serving Greater Philadelphia Area




శ్రీ అట్లూరి

# అమెరికా తిరుపతి

## యాభై వసంతాల పిట్స్‌బర్గ్ శ్రీ వేంకటేశ్వర దేవాలయం

**తెలుగు వారి ఆరాధ్య దైవం ఎవరు అంటే వినిపించేది ఒకటే పేరు- ఆ ఏడుకొండల స్వామి వెంకన్న. చిత్తూరు జిల్లా తిరుమలలో వెలసిన ఆ వెంకన్నకి ప్రతిరూపమే అమెరికాలోని పెన్సిల్వేనియా రాష్ట్రంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర దేవస్థానం (పిట్స్‌బర్గ్). ఇది అమెరికాలో మొదటి హిందూ దేవాలయం. ఆ దేవాలయం నిర్మించ బడి 2026కి యాభై ఏళ్లు అయిన సందర్భంగా స్వర్ణోత్సవాలు జరుపుకుంటోంది. ఆ సందర్భంగా ఈ వ్యాసం...**

నిజానికి ఈ గుడి ముందుగా ఇక్కడ అనుకోలేదు. శంకుస్థాపన జరిగింది కూడా వేరే స్థలం. ఇప్పుడు అక్కడ హిందూ జైన్ టెంపుల్ ఉంది.

1972లో జయమణి అనే నాట్యాచార్యులు స్క్విరెల్ హిల్‌లో ఉన్న హౌస్ అఫ్ ఇండియా అనే పచారీ కొట్టు బేస్‌మెంట్‌లో సాంప్రదాయ నాట్యం నేర్పించేవారు. అక్కడికి రాజగోపాల్, నాగభూషణంగారి పిల్లలు నాట్యం నేర్చుకోడానికి వచ్చేవాళ్లు. వారికి కొన్నాళ్లకి మన హిందువులకి ఇక్కడ ప్రార్థనాస్థలం ఉంటే బాగుంటుంది అన్న ఆలోచన కలిగింది. ఒక మంచిరోజు చూసి (సంక్రాంతి, 14 జనవరి 1972) అక్కడే బేస్‌మెంట్‌లో ఒక పెద్ద వెంకటేశ్వరస్వామి వారి పటం పెట్టి పూజలు ఆరంభించారు. అది చూసి రాజగోపాల్ మామగారు వారి వద్దనున్న వినాయకుడి విగ్రహాన్ని తెచ్చి ఇచ్చారు. అది ఒక శుభసూచికంగా భావించి ఒక గుడి కడితే బాగుటుంది అని ఆలోచించారు.

హిందూ టెంపుల్ సొసైటీ అఫ్ న్యూయార్క్ సెక్రెటరీ అళగప్పన్ టిటిడి తరపున అమెరికాలో దేవాలయాలు కడితే బాగుటుంది అని సూచన చేసారు (23 ఆగష్టు 1972). వారి సోదరుడు వెళ్లిఅప్పన్ చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా పనిచేసేవారు. అయన ఈ సూచనను టిటిడికి పంపి అధికారులతో మాట్లాడి, వారిని ఒకసారి అమెరికాలో ఎక్కడ బాగుంటుందో చూడమని సూచించారు (9 సెప్టెంబర్ 1972).

17 డిసెంబర్ 1972న తిరుమల తిరుపతి దేవస్థానం న్యూయార్క్ గుడి కోసం ఏడు లక్షలు విడుదల చేసింది.

మార్చి 1973లో ఇరవైమందితో హిందూ టెంపుల్ ఫర్ సొసైటీ–పిట్స్‌బర్గ్ అని ఒక ట్రస్ట్ ఏర్పడింది. ఒక్కొక్కరు 300 డాలర్లు ఇచ్చి, అదనంగా 200 డాలర్లు వార్షిక చందాగా వేసుకుని దేవాలయ నిర్మాణ పనులు మొదలుపెట్టారు. జూన్ 1973లో దేవాదాయ శాఖ నుంచి వాసుదేవరావుగారు, స్థపతి గణపతిగారు న్యూయార్క్, పిట్స్‌బర్గ్ స్థలాలని సందర్శించారు. 2ఆగష్టు 1973 నాటికి గణపతిగారు దేవాలయం కోసం ప్లాన్స్ సిద్ధపరిచారు.

జులై 1974లో రాజగోపాల్ అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావుగారికి గుడికి సంబంధించి ఒక లేఖ రాశారు. 1975కి గుడి పూర్తి



కావచ్చు అని ఆ లేఖ సారాంశం. అలాగే టిటిడి వారికి కూడా వారి సహాయం అర్థిస్తూ లేఖ రాశారు.

25 సెప్టెంబర్ 1974న హిందూ టెంపుల్ అఫ్ న్యూయార్క్ ఛైర్మెన్ నరసింహం టిటిడికి పిట్స్‌బర్గ్ గుడికి సహాయం చేయవలసిందిగా ఒక లేఖ రాశారు. దానికి స్పందించి 21 నవంబర్ 1974 నాటికీ టిటిడివారు నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేసారు.


12 ఏప్రిల్ 1975న భారత రాయబారి శ్రీ కౌల్ గారి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. కానీ ఆ తరవాత ఆలయ నిర్మాణం అది దక్షిణ భారత సంప్రదాయం ప్రకారం జరగాలా లేక ఉత్తర భారత సంప్రదాయం ప్రకారం జరగాలా అన్న అభిప్రాయ భేదాల కారణంగా నిలిచిపోయింది. ఆ తరువాత అక్కడ హిందూ జైన్ టెంపుల్ నిర్మించబడి 1980లో అందరికి అందుబాటులోకి వచ్చింది.)

7 ఆగష్టు 1975న ఎస్వీటీ (శ్రీ వెంకటేశ్వర టెంపుల్) అని రాజగోపాల్‌గారి సతీమణి రాజశ్రీ గోపాల్, నాగభూషణం, నాన్సీలు రిజిస్టర్ చేయించి 11 సెప్టెంబర్ 1975న ఇండియా వచ్చి టిటిడి అధికారులతో మాట్లాడి ఇంతకుముందు ఇచ్చిన ఫండ్స్‌ని ఈ గుడికి వచ్చేలా చూసారు.



30 జూన్ 1976నాడు ఇప్పుడు దేవాలయం ఉన్న స్థలంలో టిటిడి ఛైర్మెన్ అన్నారావు, దేవాదాయశాఖ కమీషనర్‌గారి చేతులమీదుగా శంకుస్థాపన జరిగింది.

17 నవంబర్ 1976 నాడు విగ్రహ ప్రతిష్ఠాపన జరిగింది. 8 జూన్ 1977 నాడు దేవాలయ నిర్మాణం





పూర్తయ్యింది. (చికాగో దేవాలయం 4 జులై 1977, న్యూయార్క్ దేవాలయం 1980.)

**దాదాపు పది ఎకరాల్లో ఉన్న ఈ దేవాలయ విశిష్టతలు**

నాలుగువందల మంది పైగా పట్టే భోజనశాల, అయిదువందల మందికి సరిపడా కల్యాణ మండపం. 250 కార్లు పట్టే పార్కింగ్ ఏరియా, 14 స్టూడియో, 4 సింగల్ బెడ్‌రూమ్ ఫ్లాట్స్ (పూజారుల కోసం) నిర్మించారు. ఇవికాక కొత్తగా మూడు అంతస్తుల భవనం వేరే రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకోసం త్వరలో కట్టబోతున్నారు. ఈ దేవాలయం కొండల మధ్య ఉండటం వల్ల భక్తులకి ఇది తిరుమల అనుభూతిని కలిగిస్తుంది. ఇక్కడ కాంటీన్‌లో పులిహోర, సాంబార్ రైస్, లడ్డు, మిక్సర్ బాగా ప్రసిద్ధి.

ఈ గుడికి మన సెలెబ్రెటీల తాకిడి తక్కువేం కాదు. ఎన్టీఆర్ నుంచి రేవంత్ రెడ్డి దాకా దాదాపు అందరు ముఖ్యమంత్రులు, ఇతర మంత్రులు తరుచుగా వస్తూనే వుంటారు. రఘురామరాజు, కామినేని శ్రీనివాస్, బోండా ఉమా లాంటివారు ఈ దేవాలయాన్ని సందర్శించారు.

సినిమా నటులు బ్రహ్మానందం, నిఖిల్, సుధాకర్ కొముకుల, సింగర్స్ మనో, రాహుల్ శిల్పిగంజ్, విజయలక్ష్మి, ఉష, సునీత ఈ గుడిని సందర్శించిన వారిలో ఉన్నారు. ఎస్.పి. బాలసుబ్రమణ్యం అమెరికాలో పాడుతా తియ్యగా కార్యక్రమం చేసినప్పుడు సిరివెన్నెల గారితో కలిసి ఇక్కడే రెండు ఎపిసోడ్స్ చిత్రీకరించారు. సినిమాలలో కూడా ఈ గుడిని చూడొచ్చు. పడమటి సంధ్యారాగం సినిమాలోని ఈ తూరుపు ఆ పశ్చిమం... పాట గుర్తుందా! ఆ పాటలో కొంత భాగాన్ని ఇక్కడే చిత్రీకరించారు. అలాగే రమేష్ (కృష్ణగారి అబ్బాయి) చిన్ని కృష్ణుడు లో సినిమాలోని కొన్ని సన్నివేశాలు, జీన్స్ సినిమాలో ఒక పాటలో ఒక సన్నివేశం... అబ్బో లిస్ట్ పెద్దదేలెండి.

ఈ గుడి కట్టి యాభై ఏళ్లు అని చెప్పాను కదా! దాదాపు నలభై ఏళ్లుగా వెంకటాచార్యులుగారే ఈ గుడి పూజారిగా ఉన్నారు. అలాగే గోపాలస్వామి కూడా ముప్పై ఏళ్లుగా పూజారిగా ఉన్నారు. ఇంకా వంటశాల అధిపతి ఉడపగారు కూడా పాతికేళ్లు పైగానే స్వామి వారి సేవలో ఉన్నారు. సెలవు రోజుల్లో దాదాపుగా ఎనిమిది నుంచి పదివేల మంది దాకా దర్శనం కోసమో, మొక్కులు తీర్చుకోడానికో వస్తూ ఉంటారు. పార్కింగ్ సరిపోక గుడికి ఒక రెండు మైళ్ల దూరంలో ఒక స్థలం కొని అక్కడ నుంచి షటల్ సర్వీస్ నడుపుతూ ఉంటారు. ఇక్కడ పుట్టు వెంట్రుకలు తీయించుకోవడానికి టోనీ బార్బర్ అని ఉన్నారు. గుడి కట్టిన అప్పటినుంచి ఆయనే ఈ పని చేస్తున్నారు. బాగా రష్‌గా ఉంటే అపాయింట్ మెంట్ తప్పనిసరి.

ఇవి అన్నీ చెయ్యడానికి కష్టపడే వాలంటీర్ వ్యవస్థ ఉండాలి. ఈ గుడికి అది కావల్సినంతగా ఉంది. గుడి ప్రారంభం నుంచి ప్రతి గురువారం లడ్డు, మిక్చర్ ప్యాక్ చేస్తున్నవారి పిల్లలు కూడా ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు.

ఇవన్నీకాక పిల్లల కోసం తెలుగు / తమిళ్ తరగతులు ప్రతి ఆదివారం నిర్వహిస్తారు. అలాగే భరతనాట్యం, కూచిపూడి డాన్స్ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు. ఈమధ్య శాట్ తరగతులు, వేసవి కాలం సమ్మర్ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నారు. ❀

నివాళి...

❖ కె. వెంకటేశ్



# సంస్కృతాంధ్ర పరిశోధకులు

# శొంఠి శారదాపూర్ణ

## సంగీత, సాహిత్య పరిశోధనా రంగంలో విశేష కృషి

తెలుగు.సంస్కృత భాషల్లో పరిశోధకురాలు, రచయిత్రి శొంఠి శారదాపూర్ణ 75వ ఏట ఏప్రిల్ 25, 2026న మరణించారు.

శారదాపూర్ణ భర్త దివంగత శొంఠి శ్రీరాం హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ నేత్రాలయం వ్యవస్థాపకుల్లో ఒకరు. ఆమె తండ్రి సుసర్ల గోపాలశాస్త్రి నేతాజీ నెలకొల్పిన 'ఆజాద్ హింద్ ఫైజ్'లో పనిచేశారు. వివాహానంతరం భర్త వెంట 1975లో అమెరికా వెళ్లిన శారదాపూర్ణ మొదట చికాగో, డెపాల్ యూనివర్సిటీలో పిల్లల మనస్తత్వశాస్త్రంలో కోర్సు చేసి కౌన్సెలింగ్ సేవలందించారు. కొంతకాలం మాంటిస్సోరీ పద్ధతిలో పాఠశాల నిర్వహించారు. ఆంధ్రా యూనివర్సిటీ నుంచి తెలుగులో, సంస్కృతంలో పీహెచ్.డి. చేశారు.

చికాగోలో 1995లో 'శ్రీఅన్నమాచార్య ప్రాజెక్టు ఇన్ నార్త్ అమెరికా' సంస్థను నెలకొల్పి అన్నమయ్య విగ్రహాన్ని ఏర్పాటుచేయడమే కాక సంకీర్తనలపై ఎందరికో శిక్షణ ఇప్పించారు. 1996లో 'వేద విద్యా పీఠం' ఏర్పాటుచేశారు. 'ఇంటర్నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ వేదాంత అండ్ వేదిక్ స్టడీస్' తరపున ఎనిమిది దేశాల్లోని పన్నెండు అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధనాపత్రాలు సమర్పించారు. రామవరపు శరత్‌తో కలిసి కాళిదాసు విరచిత 'మేఘదూతం'ను శారదాపూర్ణ తెలుగులోకి అనువదించారు. 25కు పైగా పుస్తకాలు రాశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామా శొంఠి శారదాపూర్ణ, శ్రీరాంమూర్తి ఇంటికి అతిథిగా రావడం అగ్రరాజ్యంలో వారికున్న ఆదరణకు సాక్ష్యం. భారతీయ కళలు, సంగీత, సాహిత్యరంగాలలోని శారదాపూర్ణ విశేష కృషికిగాను అమెరికా కాంగ్రెస్ మ్యాన్ డ్యాని కే డేవిస్ 'టాప్ 15 ఉమెన్ ఆఫ్ ఎక్సెలెన్సీ' అవార్డుతో ఆమెను సత్కరించారు.

### అన్నమయ్య సేవలో...

భవిష్యత్ స్వరూపాన్ని ముందే ఊహించి రాసిన మహనీయుడు తాళ్లపాక అన్నమాచార్యుడు. ఆయన కీర్తనల్లో సామాజిక సమానత్వం, మహిళాభ్యుదయం.. ఒక్కటేమిటి.. నేటి సమాజానికి అవసరమైన భావాలన్నీ వాటిల్లో తొణికిసలాడుతాయి. పాతికేళ్ల కిందట చికాగోలో శ్రీ అన్నమాచార్య ప్రాజెక్ట్ నార్త్ అమెరికా (సప్నా) సంస్థను నెలకొల్పి పదకవితా పితామహుడి విగ్రహాన్ని అక్కడ ప్రతిష్టించారు. సుమారు ఐదు వేలమంది విదేశీయులకు అన్నమయ్య సంకీర్తనల మీద శిక్షణ ఇప్పించారు.

మంగళంపల్లి బాలమురళీకృష్ణ, నేదునూరి కృష్ణమూర్తి లాంటి సంగీత విద్వాంసుల ద్వారా అమెరికాలోని నలభై రాష్ట్రాల్లో... ఒక్కో ఏడాదిలో నాలుగేసి నెలలపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. శ్రీపాద పినాకపాణితో 28, మల్లాది సోదరులతో 80 కీర్తనలకు స్వరరచన చేయించారు. ప్రముఖ కూచిపూడి నాట్యాచారులు ఉమా రామారావు అరవై కీర్తనలకు నృత్యరీతులు పొందించారు. ఇలా ఒకటా, రెండా కొన్ని వందల సాహిత్యసదస్సులు, సమావేశాలు, శిక్షణ శిబిరాలు నిర్వహించారు. 'అన్నమయ్యకు అమెరికా వీసా ఇప్పించారు శొంఠి దంపతులు,' అని నేదునూరిగారు సభాముఖంగా వారిని అభినందించారు. ఇవాళ కొందరు తెల్ల జాతీయులు కూడా అన్నమయ్య కీర్తనలను ఆలపిస్తున్నారు. కూచిపూడి, భరతనాట్యం నేర్చుకొని ప్రదర్శనలిస్తున్నారు. అదంతా వారి సప్నా సంస్థ కృషి శ్రమ ఫలితమే..

వీరి కృషికి గుర్తింపుగా శొంఠి శ్రీరామ్‌గారికి, శారదాపూర్ణగారికి తానా ప్రతిభాపురస్కారాలు ప్రదానం చేసింది.


కథ



❉ మధు పెమ్మరాజు

ప్రతి ప్రాసెస్‌లో కొంత వేస్టేజ్ సహజం. ఉదాహరణకు మనం ఉపయోగించే ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీలో కనీసం పది శాతం ముడిసరుకు పనికిరాకుండా పోతుంది,” ప్రొఫెసర్ టర్నర్ తన లెక్చర్‌లో ఇలా అంటూ నన్ను సూటిగా చూశారు.

# ఆడ్ జాబ్



క్లాస్ ముగిసిన తర్వాత ఆయన నన్ను పక్కకు పిలిచి, "నువ్వు అప్పుడప్పుడు కనిపిస్తావు. వచ్చినా అలసటతో ఉంటావు. అసైన్‌మెంట్ల గురించి మనం మాట్లాడు కోవడం అనవసరం. ఇంకొక్క వారం చూస్తాను," అని హెచ్చరించారు.

ఆ మాటలు నాలో భయాన్ని పుట్టించాయి. కానీ, ఇవ్వాళ్ల చివరిసారి నైట్ షిఫ్టుకు వెళ్లక తప్పట్లేదు.

ల్యాబ్‌లో గంటల తరబడి పనిచేసిన తర్వాత, ఎప్పటిలాగే ఒంటరిగా బయటికి వచ్చాను. నా స్టడీ నోట్స్‌ను బ్యాగ్‌లో వేసుకుని వేగంగా అడుగులు వేస్తూ యూనివర్సిటీ బస్‌స్టాప్‌కు చేరుకున్నాను. కొంచెం దూరంగా డేటన్ నగరపు డౌన్ టౌన్ స్కైలైన్ – ఆ చీకటి రాత్రికి అలంకరించిన వజ్రాల హారంలా మెరుస్తోంది. నా మనసుని మాత్రం చీకటి ఆవరించి ఉంది.

చలిగాలులు పదునుగా తాకుతుండటంతో హుడ్‌ను తలపైకి లాక్కొని, రోడ్డువైపు చూస్తూ నిలబడ్డాను. పాత షెడ్డుకు వ్రేలాడుతున్న రేకులు గాలికి అల్లాడుతూ చప్పుడు చేస్తున్నాయి. సమయం గడియారంలోని చిన్న ముల్లులా కదులుతోంది.

ఫోన్ తెరిచి చందూ పంపిన పాత మెసేజీలు చూస్తుండగానే, పదో నంబరు బస్సు కీచుమంటూ ఆగింది. లోపల అడుగుపెట్టగానే వెచ్చదనం చుట్టు ముట్టింది. కానీ అది కేవలం శరీరానికే – లోపల ఇంకా అదే చలి.

నలిగిన సీట్లు, కాఫీ వాసన, వెలిసిన గోడల రంగుతో బస్సు పాత పుస్తకంలా ఉంది. ఎదురు సీట్లోని వ్యక్తి తల కిటికీకి ఆనించి ఏదో కలలో తేలిపోతున్నాడు. మరోవైపు ఓ ముసలావిడ కిటికీ వెలుపలకి చూస్తోంది; తన గతాన్ని తలుచుకుంటోంది కాబోలు. ఇంజిన్ మ్రోగుతున్న శబ్దం, డ్రైవర్ దగ్గరున్న రేడియోలో అస్పష్టంగా విన్పిస్తున్న పాట నిశ్శబ్దాన్ని చీలుస్తున్నాయి.

నేనిప్పుడు డేటన్ సిటీబస్సులో ఉన్నా నా కళ్ల ముందు ఆ రెండు గదుల ఇల్లు కనిపిస్తోంది.

ఆంటీ చందూకి దగ్గరగా కూర్చుని మోకాళ్లని కదుపుతూ, "నాన్నా! సూడు… అందరొచ్చిన్రు సూడు… లెవ్వు!" అంటుంటే ఆవిడ గొంతు కంపించింది. వాడికి ఆ పిలుపు వినపడలేదు. ఇక ఎప్పటికీ వినబడదు. "వాని ముఖం నిద్రలో కూడా నవ్వుతున్నట్టుంది…" అంటూ వాడిని చూస్తూనే రోదిస్తోంది. చుట్టూ ఉన్నవారు ఎంతగా ఓదార్చాలనుకున్నా, ఆమె మామూలు మనిషి కాలేక పోయింది.

బస్సు ముందుకు సాగుతోంది. నేను మాత్రం ఇంకా అక్కడే ఉన్నాను. కళ్లను తడిమి చూస్తే, తడి… నిజమే!

నా పక్కన కూర్చున్న వ్యక్తి ముదురు నీలంరంగు బట్టలు వేసుకున్నాడు. అతని చొక్కాపై ఒక బ్యాడ్జీ వ్రేలాడుతూ కనిపిస్తోంది. నన్ను చూసాడనిపించి వెంటనే కళ్లను తుడుచుకుని తల పక్కకు తిప్పుకున్నాను.

"ఓహ్! మళ్లీ కలిసినందుకు ఆనందంగా ఉంది. నేను గుర్తున్నానా?" స్పానిష్ యాసలో మృదువుగా అడిగాడు. తలెత్తి చూశాను. గుర్తొచ్చింది.

"ఎలా మర్చిపోతాను? ఒకసారి కేప్ మర్చిపోతే మర్నాడు తెచ్చిచ్చారు," అనగానే ఆయన మొహం వెలిగింది.

కాసేపటికి మనసు విప్పినట్టుగా అడిగాడు, "ఇంత రాత్రి… ఎక్కడికి వెళుతున్నావు, అమిగో?" అతని గొంతులో ఆసక్తితోపాటు కొంత తడబాటు కనిపించింది.

ఆయన ముఖంపై ఉన్న ముడతలు కఠిన అనుభవా లకు ప్రతీకలుగా అనిపించాయి. అతని గరుకైన చేతులు, అలసిన చూపులు చూస్తుంటే కష్టం మాత్రమే తెలిసిన వ్యక్తిలా అనిపించాడు.



***చెప్పాలి అని బలంగా అనిపించిన సంఘటనలనే కథలుగా మలిచే మధు పెమ్మరాజు అరుదుగా కథలు రాస్తారు. రాసిన కథల్లో కథకు కావలసిన శిల్పం కుదిరేదాకా కసరత్తు చేసిన కథలూ ఉన్నాయి, సులువుగా అమరిన కథలూ ఉన్నాయి. ఇటీవలే 'డోరేదార్' కథల సంపుటి ప్రచురించారు. ప్రస్తుతం హ్యూస్టన్ సమీపంలోని కేటీ నగరంలో నివాసం. వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్నారు.***

"డౌన్ టౌన్ దగ్గర గ్యాస్ స్టేషనులో నైట్ షిఫ్టు చేస్తున్నాను."

ఆయన అర్థమైనట్టు తలూపి, "యూనివర్సిటీ బయట పనిచేయడం తప్పని తెలిసినా, మీకు వేరే దారి లేదని ఒకబ్బాయి చెప్పాడు. మీకూ మాకూ పెద్ద తేడా లేదు, కదూ!" అని తల వెనక్కి వాల్చాడు

ఆ మాట వినగానే ఏదో వెలితిగా అనిపించింది. ఫోనులో ఫోటో చూపించాను.

"చందూ, వీడు నాకు రెండో క్లాసు నుండి ఫ్రెండు, కానీ వాడిప్పుడు లేదు. వాళ్లమ్మకి డబ్బులు పంపించాలి," అంటుంటే గొంతు పూడుకుపోయింది.

కిటికీ బయట దారి పొడుగుతా మంచులో కరుగుతున్న వెలుతురు.

"కానీ మా ఓనరు డబ్బివ్వకుండా ఏదో ఒక కారణం చెప్పి తిప్పుకుంటూనే ఉన్నాడు." ఆ మాట విన్న వెంటనే అతను నా చేతిని చిన్నగా తాకాడు.

"మీ మాటలు వింటుంటే నా గతం గుర్తొస్తోంది," అతని గొంతు మెత్తబడింది.

"మాది మెక్సికోలోని శాంటారోసా. అడ్డదారుల్లో పడి ఇక్కడికి చేరుకున్నాను. నాతో వచ్చిన మా తమ్ముడు ఏమయ్యాడో తెలియలేదు. తెల్లారితే చాలు, బ్రతికి బయటపడితే చాలు అనిపించే చోట్ల కూడా పనిచేయక తప్పలేదు. ఎన్నో ఏళ్లు గడిచిపోయినై. గ్రీన్ కార్డు వచ్చాక ఇక్కడ స్థిరపడ్డాను కానీ, ఆ గాయాలు ఇంకా మానలేదు..."


అతని మాటలు నెమ్మదిగా అనిపించినా, లోపల ఓ లోతైన బాధ ఉందని తెలుస్తోంది.

"ఈ నైట్ షిఫ్టులకి మనుషులు దొరకరు. పొరపాటున దొరికితే ఇక వదిలిపెట్టరు," అని నిట్టూర్పు విడిచాడు.

బస్సు ఆగింది. అతను తన స్టాప్ దగ్గర దిగే ముందు, "జాగ్రత్తగా ఉండండి, అమిగో," అని చెప్పి దిగిపోయాడు.

*

అమ్మ నుండి మెసేజీ. సమాధానం ఇవ్వాలని అనిపించలేదు. ఫోన్ పక్కన పెట్టాను.





స్టోరు కౌంటర్ దగ్గర స్కానర్ బీప్ శబ్దం... ముఖం పై పడే ట్యూబ్‌లైట్ల ప్రకాశం... ఒంటరి తనం– జైలు శిక్షలా.

స్టోరులో కొత్త మొహాన్ని చూస్తే, ఇమిగ్రేషన్ తనిఖీ భయం. ఎవడు ఎప్పుడు తుపాకీ బయటకు తీస్తాడేమో అన్న అనుమానం. ఈ అంతులేని ఆలోచనలతో సరిగ్గా నిద్రపోయి ఎన్ని రోజులయ్యిందని చెప్పలేను.

బస్సు ఒక్కసారిగా మలుపు తిరిగింది. పక్కనే ఉన్న వృద్ధుడు ముందుకు వాలగానే, అతని చేతి లోని పుస్తకం క్రింద పడింది. పుస్తకం ఎత్తి వృద్ధుడికి ఇచ్చేసి, ఓ క్షణం అతన్ని చూసాను. విసిగిపోయిన కళ్లతో, వదులుగా ఉన్న చేతులనీ గమనించాను. జీవితం ఎంత తోసినా ఇంకా ముందుకు నడవాల్సిందే అనేలా కనిపించాడు.

అప్పుడే ఫోన్ సన్నగా మ్రోగింది. తెరిచి చూస్తే, నా ఆలోచనలని చదివినట్టుగా పాత ఫోటోల నోటిఫికేషన్ వచ్చింది. ఆ మొదటి ఫోటోలో, అడ్మిషన్ కన్సల్టెంట్ ఆఫీసులో చిన్న అమెరికా జెండాతో, వెలుగుతున్న మొహాలతో మేమిద్దరం.

ఆ రోజుల్ని గుర్తుచేస్తే...

అమెరికాలో యూనివర్సిటీలో సీటు వచ్చినప్పుడు ఆంటీ స్తోమత లేదని చెబితే, చందూ ఏడ్చినంత పని చేసాడు. కానీ నేను కలగజేసుకుని, "ఆంటీ! యెట్లన్నజేసి అమెరికా పోవుడు ఇంపార్టెంటు! ఫస్ట్ సెమిస్టరు, పైన ఖర్చులు పెడితే సరిపోతయి, పోంగనే ఏదోక జాబు పక్కా దొరుకుతది. మస్తుమంది అట్లనే సెటిల్ అయ్యిన్రు," అని రకరకాల కథలు చెప్పి పిచ్చి ఆంటీని నమ్మించాను.

కానీ, ఇద్దరికీ ఒకచోట సీటు రాకపోవడంతో బాగా నిరాశపడ్డాము. సీటు మార్చుమని అడిగితే, అడ్మిషన్ కన్సల్టెంట్ సిగరెట్ పొగ వదులుతూ, "క్యాంపస్ ట్రాన్స్‌ఫర్? అది చాలా చిన్న పని! కానీ అక్కడికి వెళ్లాకే చేసుకోండి. అమెజాన్‌లో ఆర్డర్ పెట్టినంత సులభం," అన్నాడు. అంతే! ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నాము.

అప్పుడు తీసుకున్న ఫోటో!

అడ్మిషన్ కన్సల్టెంట్ అంటే మాంత్రికుడు అనుకున్నాం. కానీ కేవలం అప్లికేషన్ నింపాడని తర్వాత తెలిసింది.

బస్సు నెమ్మదిగా వంతెనపైకి చేరింది. క్రింద నదీ ప్రవాహం వీధి దీపాల కాంతిని అద్దుకుని మెరుస్తోంది. ఆ ప్రతిబింబాల్లో జ్ఞాపకాల ఉల్లాసం, వెంటాడే చీకట్ల తారట్లాట కనిపించాయి. తిరిగి చూపులు ఫోన్ స్క్రీన్ కేసి తిప్పుకుంటే ఓ పాత ఫోటో మెరుస్తోంది – ఎయిర్‌పోర్ట్‌లో వీడ్కోలు దృశ్యం.

ఆ రోజున కుటుంబం, మిత్రులంతా పంపేందుకు వచ్చారు. ఆంటీ నా చెయ్యిని చివరిదాకా వదల్లేదు. "నువ్వు ఉన్నవని పంపుతున్న," అంటూ దగ్గరకు లాక్కుని, కళ్లను తుడుచుకుంటూ జాగ్రత్తలు చెప్పింది.

సెక్యూరిటీ దాటగానే, చందూ కుర్చీలో కూలబడి తలొంచుకున్నాడు. "నాతోని గాదురా! నేను రాను. నేను బోతే అమ్మకి ఎవ్వరుండరు," అన్నాడు. వాడి కళ్లలో బాధ... గిల్టీ ఫీలవుతున్న జాడలు.

దగ్గరికి వెళ్లి, "అరె పాగల్! పైకి స్పేస్ షిప్పుల పోతున్నవ? అక్కడ సెట్టయినంక, ఆంటీ నీతోనే ఉంటుంది," అంటూ సముదాయించాను.

బస్సు ఒక్కసారిగా ఆగింది. కొందరు నవ్వుతూ లోపలికి వచ్చారు. నన్ను దాటి వెళుతుంటే వాసన, నా కడుపు దేవినట్టు. ముఖాన్ని పక్కకి తిప్పుకున్నాను. వాళ్లు స్నేహితులతో, సందడితో నిండిన జీవితాన్ని అనుభవిస్తున్నారు. నాకు పేరుకుపోతున్న అసైన్‌మెంట్లు, ప్రొఫెసర్ టర్నర్ చికాకు చూపులు, ఒంటరితనం.

ఆలోచనల మధ్య బస్సు మళ్లీ కదిలింది. ఫోన్ స్క్రీన్‌లో వరుసగా మారుతున్న ఫోటోలను ఆపి, ఒకదానిపై చూపు నిలిపాను. స్నోమాన్ పక్కన చందూతో ఓ చిన్న పాప. చందూ వాడి కాలేజీకి వెళ్లకముందు కొన్ని రోజులు నాతో ఉన్నాడు. ఆరోజు ఉదయం మంచు ఎడ

తెరిపి లేకుండా కురుస్తోంది. ఇక ఉండబట్టలేక చందూ తలుపు తెరిచి గుట్టలుగా పేరుకున్న మంచు వైపు పరుగెట్టాడు. నేను వెనకాలే వెంబడించి, “షూస్ వేసుకో,” అని గట్టిగా అరిచాను. ఆ పిలుపు హోరుగాలిలో గిరికీ కొడుతుంటే అక్కడికి చేరుకున్నాను. చుట్టూ కళ్లు చెదిరే తెల్లదనం, వింత వెలుతురు. మంచు బంతులుగా చుట్టి పైకి విసురుతుంటే, పొడిపొడిగా మొహంపై రాలుతోంది. కాసేపటికి చలి వెన్నులోంచి తెలిసి రాగానే ఇద్దరం వణుక్కుంటూ వెనక్కి వచ్చాము. లేబిల్ వ్రేలాడుతున్న లావుపాటి జాకెట్టు వాడికి ఇచ్చాను. “మస్తుందిరా...” అని అద్దంలోంచి చూసి నసుగుతుంటే నవ్వుకున్నాను.

చందూ వెళ్లే రోజు చాలా మూడీగా ఉన్నాడు. లోనుకి ఆంటీ ఎంత కష్టపడిందో చెప్పి చాలా బాధ పడ్డాడు. కాంపస్‌లో అవకాశాలు ఉంటాయని ధైర్యం చెప్పి, బయటకి తీసుకెళ్లాను. మంచు వెలిసి పరిసరాలు ఒక్కసారిగా ఒళ్లు విరుచుకున్నాయి. పేటియోలోంచి ఇంటి పైకప్పులపై సగం కరిగిన మంచు, స్నోమాన్ పక్కన బొచ్చుకుక్క వెనకాల పరిగెడుతున్న చిన్న పాపను చూసాము. ఆ చిన్నారి కళ్లు ఆశ్చర్యంతో మెరుస్తూ, కబుర్లు చెప్పడం ఆపలేదు. ఆ జ్ఞాపకాన్ని ఫోటోగా బంధించాను.

డౌన్‌టౌన్‌కు చేరుతుండగా మార్పు స్పష్టంగా తెలుస్తోంది. రోడ్లు వేగంగా ఊపిరి పీలుస్తున్నట్టుగా అనిపించాయి. నీయాన్ లైట్లు తళుక్కుమంటూ, హోటళ్ల ముందు నిల్చొన్న గుంపులు నవ్వుతూ, రాత్రిని ఆహ్వా నిస్తున్నారు. ఇది వాళ్ల రాత్రి, నాదికాదు అనుకున్నాను.

మహారాజా రెస్టారెంట్‌లో పాత స్నేహితులతో దిగిన ఫోటో... అదే చందూని చివరిసారి కలవడం.

హజారోం ఖ్వాయిషేం ఐసీ కి
హర్ ఖ్వాయిష్ పే దమ్ నిక్‌లే...

అంటూ జగజీత్ సింగ్ గానం స్పీకర్లలో నెమ్మదిగా, ఆ సాయంత్రానికి నేపథ్యంగా మారింది.

సమయం ఎంత వేగంగా దూసుకుపోతుందో, అంతా ఎంత మారిపోయారో గమనించాను. మనం ఎంత కావాలనుకున్నా, కాలం మన చేతుల్లో ఉండదు. కొందరి కంటి క్రింద చీకటి వలయాలు, మరికొంతమంది మాటల్లో నిస్సహాయత, కరకుదనం. అనుభవాల బరువు మనల్ని తెలియకుండా మార్చేస్తుంది.

పలకరింపులు విరామం లేకుండా కొనసాగాయి. చందూ జాకెట్ తీసి, తనదైన శైలిలో అందరినీ నవ్వించాడు. అంతా సర్దుకోగానే, జ్ఞాపకాల గలగలలు మరోసారి ప్రవహించాయి.

దూరంగా నిలబడ్డ వెయిటర్ పైన నా దృష్టి పడింది. పొడవుగా, బక్కపల్చగా, అలసిన కళ్లతో ఉన్న అతను ఎంతో శ్రమతో పని చేస్తున్నాడు. కస్టమర్లు గొడవగా మాట్లాడుకుంటుంటే, అతను నిశ్శబ్దంగా గమనిస్తూ, ఎప్పుడైనా ఒక పిలుపు వస్తే అప్రమత్తంగా ఉండేందుకు సిద్ధంగా ఉన్నాడు. కొత్త కస్టమరు వస్తుంటే, వెంటనే నవ్వు పులుముకుని పలకరించాడు. కిచెన్ నుంచి పిలుపు రాగానే అతను ఆదరాబాదరాగా వెళ్లిపోయాడు. గుండ్రటి టేబుల్ దగ్గర సందడి చేస్తున్న ఖరీదైన గుంపు చిటికె వేస్తే, హుటాహుటిగా మెనూకార్డుతో వెళ్లాడు. వాళ్లు అంతా మెనూలో మునిగిపోయారు కానీ కనీసం అతని వైపు చూడలేదు.

ఇదంతా గమనిస్తున్న, మా గుంపులో రెస్టారెంట్‌లో పనిచేసే మిత్రుడు అటు చూస్తూ, “బాగా బలిసిన బాస్టర్డ్స్! ఏం తినాలనే ఆబ తప్ప, కనీసం మొహమెత్తి చూడరు. మొదట్లో వీళ్ల వాలకం నాకు చాలా అవమానంగా అనిపించేది, ఇప్పుడు? ఏడిసారన్నట్టు చూస్తాను,” అని వాటర్ బాటిల్ పైకెత్తాడు.

ఇంతలో వెయిటర్ నన్ను చూడగానే పరిగెత్తినట్టు వచ్చాడు. నేను అందరికీ పరిచయం చేసాను. చందూ పక్క టేబుల్ కుర్చీ లాగి, వెయిటర్‌ను కూర్చోమన్నాడు.

అతను మొదట కొద్దిగా మొహమాటపడ్డా, చివరికి కూర్చొన్నాడు. కాసేపు పిచ్చాపాటీ కాగానే, “ప్రత్యేకమైన ఐటమ్స్ చేయిస్తా,” అంటూ వెలుగుతున్న మొహంతో వెళ్లిపోయాడు.

కొద్దిసేపటికి వెయిటర్ తెచ్చిన స్పెషల్ ఐటమ్స్ టేబుల్ మీద పెట్టాడు. అప్పుడు తీసిన ఫోటో.

“నువ్వు రెస్టారెంట్‌లో పనిచేస్తున్నావు కదా? ఫుడ్‌కు సమస్య లేదు. సేఫ్టీ కూడా! కానీ నేను? చీకటి, సిగరెట్ పొగ, పారేసిన బీర్ బాటిల్ వాసన పక్కన పెడితే మోటల్ కౌంటర్ వెనుక నిలబడి వచ్చిపోయే చీకటి బేరాలని చూడడమే నా పని. మధ్యరాత్రి పరుగెత్తే స్ట్రిప్పర్లు,

పార్కింగులో డ్రగ్ డీల్... ఒకసారి కిడ్నాప్ కూడా చూసాను. ఏ క్షణమైనా ఏదైనా జరగొచ్చు. మనల్ని ఊరికే వదలరు, తమతో కలుపుకోవాలని ఎర వేస్తారు. ఒకసారి అందులో పడ్డామంటే మాములుగా బ్రతకడం కష్టం. మన సీనియర్ ఇలాంటి ట్రాప్‌లో పడి మర్డర్ అయ్యాడు," మాకంటే ఆర్నెల్ల ముందొచ్చి ఒక జీవితకాలపు అనుభవాన్ని చదివిన సీనియర్ చెప్పాడు.



"మరి పోలీసులు పట్టుకోరా?" అని అడిగితే, ఒకరిద్దరు ఘొల్లున నవ్వారు.

"పోలీసులా? ఒక కాఫీ, రెండు డోనట్లు తగిలిస్తే చాలు... చెయ్యాపి బయట కారులో పడుకుంటారు..."

ఆ ఫోటోను ఇంకోసారి తడిమి చూసుకున్నాను. ఇక స్టాపు వస్తుందనగా సెల్ మూస్తుంటే పాత టెక్స్ట్ కనపడింది–

"హలో, చందూ వస్ షాట్ టుడే. ప్లీజ్ కాల్."

అంటీని ఒప్పించి పెద్ద తప్పు చేసాను, లేకపోతే ఈరోజు చందూ ఉండేవాడు.

ఒక తప్పటడుగు వేస్తే... జీవితాంతం దాని ఫలితాన్ని అనుభవించాల్సి ఉంటుంది.

బస్సు తలుపులు తెరచుకున్నాయి. బయట మంచు ఇంకా కురుస్తూనే ఉంది.

*

జెఫర్సన్ దగ్గర దిగగానే గతుకుల దారిలో వడివడిగా నడుస్తున్నాను. వీధి దీపాలు అరకొర వెలుగుతున్నాయి. వీధి చివరలో పచ్చబొట్లు పొడిపించుకున్న కొన్ని మసకబారిన శరీరాలు నిలబడి ఉన్నాయి. రోజూ స్టోరు ముందు కనపడే పిచ్చి ముష్టివాడు ఆపకుండా తనలో తాను తగువుపడుతున్నాడు. పాపం, వాడు రోజూ ఈ చలిలో ఎలా తిరుగుతాడో అనిపిస్తుంది. ఎరుపు రంగు జుట్టుతో ఉన్న హుకర్ సిగరెట్ వెలిగించుకుంటోంది. వాతావరణం మరిజువానా, మద్యం, పొగాకు, పాత వాసనల మిశ్రమంతో నిండి పోయింది.

"హే, బాస్! చిల్లర ఉందా?" ఒకడు నావైపు నడుచుకుంటూ వచ్చాడు. అతని నడక తికమకగా ఉంది, తాగుడు మత్తులో ఊగుతున్నాడు.

వెనక్కి ఒక అడుగు వేసి, "లేదు, లేదు," అని జేబు చూపించాను.

అదే సమయంలో, రోడ్డు అంచున ఉన్న బార్ తలుపులు తెరుచుకున్నాయి. లోపలి నుండి గర్జనలా రాక్ మ్యూజిక్ పరిసరాలని కదిలించింది. హుకర్ ఓ తేలిక పాటి నవ్వుతో నా వైపు చూసింది. "పిల్లవాడిలా ఉన్నావు. ఇక్కడికి మొదటి సారా?" ఆమె పెదాలపై తేలికపాటి మెరుపు మెదిలింది.

స్టోరులో అడుగు పెట్టగానే, ముందు షిఫ్టు క్లర్కు హమీద్ లెక్కలు చూపించి కౌంటర్ అప్పగించాడు. "ఈ రాత్రి చలికి పెద్దగా జనాలు రాకపోవచ్చు. వీలైతే రెండో ఐల్లో స్టాక్ చెక్ చెయ్యి. రెస్ట్‌రూం శుభ్రం చేసాను. నువ్వు స్టోరుకి మోబు పెడితే సరిపోతుంది," అని లోపలకి వెళ్లి తన లంచ్ డబ్బా తెచ్చుకున్నాడు.

"ఓనరు ఏమైనా చెప్పాడా?" అని లాప్‌టాప్ బ్యాగ్ క్రింద అరలో పెడుతూ అడిగాను.

"సారీ! ఓ కస్టమర్ గొడవ పడుతుంటే ఫోన్ చేసాడు. వెంటనే ఎత్తకపోతే మళ్లీ చేసాడు. ఎక్కడో పెట్టానని చెప్పమన్నాడు, కానీ ఎక్కడో సరిగ్గా వినపడలేదు. నువ్వోసారి చేసి కనుక్కో," అని కారు తాళాలు బయటకు తీసాడు.

అన్ని అరలు వెతికి చూసుకున్నాను, కానీ ఎక్కడా ఏమీ కనపడలేదు.

"నీకిస్తాడనుకున్నాను," అని కుర్చీలో చతికిల పడ్డాను.

"ఏదోలా ఈ నెల ఇన్‌స్టాల్‌మెంట్ పంపిస్తానని ఆంటీకి భరోసా ఇచ్చాను, ఇప్పుడేం చెబుతాను?" అంటుంటే హమీద్ చూస్తూ నిలబడ్డాడు.

హమీద్ నా భుజంపై చేయి ఉంచి, "భయ్యా! నా సెమిస్టర్ ఫీజుకి సాయం చేసావు. ప్రస్తుతం నా దగ్గర ఏమీలేవు, లేకపోతే ఎంతో కొంత ఇచ్చేవాడిని," అని కాసేపు తలొంచుకుని నిలబడ్డాడు.

నేను లేచి పనులు చూసుకుంటుంటే, షెల్ఫ్ మీద పెట్టిన తన జాకెట్ తీసుకుని, గ్లవ్స్ తొడుక్కొన్నాడు. ఒక్కసారి వెనక్కి చూశాడు. ఇంకేమీ అనకుండా తలూపి వెళ్లిపోయాడు.

ఫోన్ స్క్రీన్‌వైపు చూసి మరోసారి ఓనర్‌కు కాల్ చేశాను కానీ మళ్లీ... స్విచ్ఛ్ ఆఫ్.

ఈరోజు ఏదీ అనుకున్నట్లుగా జరగడం లేదు. చీకటి మరింత గాఢంగా అనిపిం చింది. గాలి వీచినప్పుడల్లా గాజు తలుపు మెల్లిగా కంపిస్తోంది. నిశ్శబ్దం చుట్టూ ఆవరించింది. అర్ధరాత్రి షిఫ్టులో అప్రమత్తంగా ఉండాలని ఓనరు హెచ్చరించిన మాటలు గుర్తొచ్చాయి. వచ్చే ప్రతీ కస్టమర్ని గమనించడం అలవాటుపడ్డాను.

ఎర్రటి ట్రక్కులోంచి ఓ బరు వైన వ్యక్తి పెద్ద బూట్లతో దిగాడు. అతను అరలు వెతుకుతూ కదిలాడు. అదే సమయంలో బయట నల్ల కారు ఆగింది. కానీ ఎవరూ దిగలేదు. మేకప్ నిండిన మొహం, వొళ్లు చూపించే దుస్తులు, హై హీల్స్ వేసుకున్న హుకర్ రెస్ట్‌రూం వైపు వెళ్లింది. ఇద్దరు బేస్‌బాల్ క్యాప్ పెట్టుకున్న వ్యక్తులు ముగిసిన ఆట గురించి ముచ్చటిస్తూ బీరు కొనుక్కుని వెళ్లిపోయారు.

ఎర్ర ట్రక్కు కస్టమరు కాఫీ అయిపోయిందని భయ పెట్టేలా పిలిచాడు. అపోలజీ చెప్పి పౌడర్ పోసి మెషిన్ ఆన్ చేశాను. కాసేపటికి కాఫీ నింపుకుని రెండు డాలర్లు విసురుగా కౌంటర్ పై పెట్టి వెనక్కి చూడకుండా వెళ్లి పోయాడు.

హుకర్ వెళుతూ, “ఏదైనా సర్వీస్ కావాలంటే చెప్పు, నీ దగ్గర ఏమీ తీసుకోను,” అని రోజూలానే ఆటపట్టించి బయట ఆగిన కారులోకి వెళ్లి కూర్చుంది. స్టోరు ఖాళీ అయ్యింది. ప్రొఫెసర్ టర్నర్ మాటల ప్రభావం ఇంకా తగ్గలేదు. లాప్‌టాప్ తెరిచి ఆయనిచ్చిన అసైన్‌మెంట్ చూస్తున్నాను.

కాసేపటికి తలుపు తెరుచుకోగానే గంట మ్రోగింది. లోపలకి వచ్చిన వ్యక్తి జారిపోయే ప్యాంటుతో, వత్తుగా వదులుగా ఉన్న పెద్ద జాకెట్టుతో లోపలికి అడుగు పెట్టాడు. మొదటిసారి చూస్తే రోజూ వచ్చేవారిలా ఉన్నాడు. కానీ అడుగులు వేసే విధానం చూస్తే ఏదో వత్తిడిలో ఉన్నట్టుగా అనిపించింది. అరలు వెతుకుతూ అసహనంగా కదులుతున్నాడు. గాలి బరువుగా ఉంది. ఫ్లోరసెంట్ లైట్ల ప్రభావం సడలింది. ఒక్కసారిగా వాతావరణం మారిపో యింది.

అతను డ్రింక్స్ సెక్షన్ నుండి నడుస్తుంటే తెరిచిన జాకెట్టులోంచి నల్లటి మెటాలిక్ వస్తువు మెరిసింది.

పోలీసులను పిలవాలా? ఎమర్జెన్సీ బటన్ నొక్కాలా? కానీ ఓనరు చెప్పిన మాటలు గుర్తొచ్చాయి. “ఇక్కడ దొంగతనం జరిగితే మనం పోలీసులను పిలవం. ఎక్కడా రిపోర్టు చెయ్యము. పోలీసులు వస్తే, ముందుగా నిన్ను ప్రశ్నిస్తారు. తర్వాత స్టూడెంట్ వీసా రద్దు చేసి, నిన్ను డిపోర్ట్ చేస్తారు.”

నా గుండె బలంగా కొట్టుకుంటోంది, శ్వాస తీయడం భారంగా ఉంది. కాలం స్తంభించిపోయింది. దొంగ ఎదురుగా నిలబడ్డాడు. మంకీ కాప్ మొహం పైకి లాక్కొన్నాడు. తుపాకీ నేరుగా గురిపెట్టాడు. దాని నల్లటి నోరు చూసినకొద్దీ మరింత పెద్దదిగా అనిపిస్తోంది. అతను నిలకడగా లేడు.

కాళ్లు భూమిలో నాటుకుపోయినట్లుగా అని పిస్తున్నాయి. ఇది నిజంగా జరుగుతుందా? స్టోరులో స్టూడెంట్ హత్య అని స్క్రోలింగ్ వార్త ఆగకుండా కొన సాగుతోంది. చందూ గుర్తొచ్చాడు.

“డబ్బు తీసి బయట పెట్టు, లేదంటే చంపేస్తా!!!” దొంగ గట్టిగా అరిచాడు.

అతని గొంతు ఖంగుమంది.

చలి అనిపించిన చోట ఇప్పుడు చెమట తెలు స్తోంది. చేతులు చెమ్మగిల్లిపోతున్నాయి. ఆంటీకి డబ్బు పంపాలి, అమ్మ ఫోను కోసం ఎదురుచూస్తుంది.

ఓనరు చెప్పిన సూచనలని తలుచుకున్నాడు. వాడు ఏదడిగితే అది ఇచ్చేయి. మొహంలోకి సూటిగా చూడకు, ప్రతిఘటించొద్దు, అకస్మాత్తుగా కదలొద్దు. అదృష్టముంటే, అదే సమయంలో స్టోరులోకి ఎవడైనా వస్తే వదిలేస్తారు. ఈ చలికి ఇక కస్టమర్లు వస్తారనే ఆశ లేదు.

ఏవేవో గజిబిజిగా వినిపిస్తున్న సమాధానాలు–

‘‘డబ్బిచ్చినా స్టోరు రాబరీలో ఎందుకు చంపేస్తారు?”

"ఏ సాక్ష్యమూ లేకుంటే ఎవరూ పట్టుకోలేరని."

నా ముందున్న తుపాకీని చూస్తుంటే, ఊపిరి తీసుకోవడం కూడా ఒక పోరాటంలా అనిపిస్తోంది. ఏడుపొస్తోంది. 'మనమంతా ఏదో రోజు ఇక్కడే పోతామని,' హమీద్ మాటలు మళ్లీ వినిపిస్తున్నాయి.

డబ్బు చేతిలో పెట్టిన వెంటనే దొంగ పేల్చేస్తాడని తెలుసు. నా దగ్గర ఒక్క సెకను లేదు. కౌంటర్ తెరవాలా? లేక పరుగుతీయాలా? దొంగ అసహనంగా చూస్తూ, తుపాకీ గొట్టం చర్మానికి తాకించాడు. అతని వేలు ట్రిగ్గర్ దగ్గర చిరచిరలాడుతోంది.

తలుపు దగ్గర ఏదో గీరినట్టు అనిపిస్తే అటు చూసాను. రోజూ వచ్చే పిచ్చి ముష్టివాడు, తలుపు బయట... చేతులు చాచి నిలబడ్డాడు. మా ఇద్దరినీ చూస్తున్నాడు కానీ అతని కళ్లలో ఏ భయమూ లేదు. దొంగ ఎగాదిగా చూసి, తుపాకీని జాకెట్లో దూర్చి, తలుపు తెరిచి అదృశ్యమయ్యాడు.

ఓ క్షణం కాళ్లు కదిలించలేక, శరీరం గడ్డకట్టినట్టుగా నిలిచిపోయాను. ఎంత లోతుగా శ్వాస తీసుకున్నా, గుండెదడ తగ్గలేదు. ప్రాణాలతో బయటపడ్డానన్న నిజం కొంత ఊరట ఇచ్చినా, ఆ భయం మాత్రం అలానే ఉంది.

కాస్త స్తిమితపడ్డాక, తడబడిన అడుగులతో తలుపు దాకా వచ్చి, తెరిచి, దోనట్లు ముష్టివాడి చేతిలో పెట్టి, గాఢంగా కావలించుకున్నాను.

వెంటనే లోపలికి వెళ్లిపోయి స్టోరు తలుపులు మూసేసి, లైట్లు ఆర్పేసాను. నేలపై చతికిలపడ్డాను.


తెల్లవారగానే క్రింద అరలోని నా లాప్‌టాప్ బ్యాగ్ బయటకి తీసుకుంటూ ఉండగా చిన్న కవర్ కింద పడింది. తీసి చూస్తే డాలర్ల కట్ట! గుండె ఒక్క క్షణం ఆగినట్టయింది. ఓనరు నాకోసం ఉంచిన డబ్బు. గాఢంగా శ్వాస తీసుకున్నాను.

బ్యాగ్‌ను భుజానికేసుకుని బయటపడ్డాను.

అది చూడగానే నాలో ఏదో మార్పు. అది భయం కావచ్చు, బాధ్యత కావచ్చు.

ఏదైతేనేం... నేను ఇంకా బ్రతికే ఉన్నాను.

తలెత్తి చూస్తే... ఆకాశం అప్పుడే తెల్లారుతోంది.



* వడ్లవల్లి పద్మావతి
ఆస్టిన్, టెక్సాస్



# మహిమాలయం

## యాత్రాకథనం


మహిమాలయం యాత్రాకథనం పుస్తకం గురించి చెప్పే ముందు రవీంద్రగారి గురించి నాకు తెలిసిన నాలుగు మాటలు చెప్పాలనుకుంటున్నాను. ఒక సాధారణ వ్యవసాయ కుటుంబంలో పూనాటి బసవయ్య, రాజ్యలక్ష్మి దంపతులకు జన్మించిన వ్యక్తి రవీంద్రగారు. సాధారణ కుటుంబంలో జన్మించిన వీరు ఏదైనా సాధించవచ్చు, ఎంతైనా సాధించవచ్చు అని నిరూపించి ఈరోజు మనందరి ముందు ఉన్నత స్థానంలో నిలబడి, అంచెలంచెలుగా ఎదిగి ఈరోజు ఈబే (eBay) అను సంస్థకు సీనియర్ డైరెక్టర్‌గా నిలిచారు.

రవీంద్రగారు ఆయన భార్య సరోజిని ఒకే మాట ఒకే బాట అంటూ విద్యకు మొదటి ప్రాధాన్యతనిస్తూ విద్యను భావితరాలకు అందించాలని 'ట్రైమ్స్ ఫౌండేషన్' అనే సంస్థను స్థాపించి ఎంతోమంది విద్యార్థులకు అండగా నిలుస్తున్నారు. తన సొంత గ్రామమైన రావినూతలలో 'పరిశుభ్రత-పచ్చదనము' అనే సంస్థను స్థాపించి గ్రామానికి తనవంతు కృషి చేస్తున్నారు.

ఇక పుస్తక విషయానికి వస్తే ఈ మహిమాలయం ఆవిర్భవించడానికి మూల కారణం రవీంద్రగారి భార్య సరోజిని, వారి కుమార్తె వర్ష. వీరిద్దరి ప్రోత్సాహంతోనే హిమాలయాల ప్రయాణానికి బీజం ఏర్పడింది. 2022 జూన్ 9లో మొదటిసారి రవీంద్రగారు, సరోజినిగారు, వర్ష ముగ్గురూ 14 రోజుల ప్రయాణంలో హిమాలయాలను సందర్శించారు. హిమాలయాల యొక్క ముగ్ధ మనోహర దృశ్యాలను దర్శించడానికి రవీంద్రగారు మరలా 2023లో వెళ్లారు. హిమాలయాలకు రెండు సార్లు వెళ్లిన ప్రతిఫలమే మన ఈ మహిమాలయం.

కవులందరూ ప్రకృతిని ఆరాధ్యదైవంగానూ చైతన్యవంతమైన సజీవరూపంగానూ భావిస్తారు. ఆ భావనలో నుంచే పదాలు, పద్యాలు, పాటలు, కవితలు అన్నీ ఆవిర్భవిస్తాయి. అలా రవీంద్రగారు తన మనసులోని స్పందనలను, భావోద్వేగాలను ప్రకృతిలోని అందాలన్నింటినీ ప్రాసలతో కూడిన కవితలుగా, పద్యాలుగా చాలా బాగా వ్రాశారు. వాటిలో కొన్ని... సరోజినిగారి గురించి 'అణ' ప్రాసతోనూ, ప్రకృతికి వందనం 'చ' ప్రాసతోనూ, బేస్ క్యాంప్ మీద 'మ' ప్రాసతోనూ, దూద్ కోసి నది వర్ణన 'గంగ' ప్రాసతోనూ, బుద్ధుని గురించి 'చీ' ప్రాసతోనూ, చమత్కారంతో కూడిన 'అళా' ప్రాసతోనూ చాలా చక్కగా వర్ణించారు.

అంతే కాకుండా ప్రయాణం మొదటిరోజు నుంచి మరలా తిరుగు ప్రయాణం వరకు అంటే తన 14 రోజుల ప్రయాణంలో తనకు సహాయం చేసిన వారిని, తనతో కలిసి ప్రయాణించిన వారిని, తన బాగోగులు విచారిస్తూ తన ప్రయాణాన్ని ఉత్తేజపరిచిన వారిని, పుస్తకం రాయమని ప్రోత్సహించిన వారిని... ఇలా ప్రతి




**మహిమాలయం**
**యాత్రా కథనం**
**రవీంద్రబాబు పూనాటి**
**ప్రతులకు**
**ebay.com**
**amazon.com in USA**
**వెల: $ 25**



ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు. అది చదువుతున్నప్పుడు నాకనిపించింది– తనపై అభిమానం చూపిన ప్రతి ఒక్కరినీ మనసులో ఎంత బాగా దాచుకున్నారో కదా అని. అలాగే పుస్తకం చదువుతున్నంత సేపు పుస్తకం చదువుతున్నాము అనే భావన కన్నా ప్రతిదీ కూడా మనం కూడా చూస్తున్నంత భావన కలిగింది. ఈ పుస్తకం చదివిన తర్వాత నా మనసులో నిలిచిపోయిన కొన్ని వాక్యాలు మీతో పంచుకోవాలనిపించింది.

అవి... హిమాలయాలు ముగ్ధమనోహర దృశ్యమని, అది ఒక కైలాసమని, అది ఒక కైవల్యమని, అది ఒక శ్వేతదీపమని, అది ఒక ఔషధమని, అది ఒక అమరత్వమని ఎంతటి చక్కటి వర్ణన. నిజంగా నిజమే కదా అనిపించింది. అందుకే కదా మరి అది మహిమాలయం అయింది.

ఇంకొక వర్ణన... 'వేసే ప్రతి అడుగు జీవిత పాఠం, మురిసే ప్రతి మడుగు హృదయ స్పందన, చూసే ప్రతి దృశ్యం ఆత్మశాంతికి నివాసం, మెరిసే ప్రతి శిఖరం మింటికెగిరే సరికొత్త ఆశల సమాహారం' అదే హిమాలయం అని రాశారు.

ఇంకొకటి సూర్యోదయ సూర్యాస్తమయముల గురించి... సూర్యోదయం పగలుకు జననం, సూర్యాస్తమయం పగలుకు మరణం. సూర్యాస్తమయం రాత్రికి జననం, సూర్యోదయం రాత్రికి మరణం. ఒక్క సూర్యోదయంలోనే జననం ఉంది మరణం ఉంది. అలాగే సూర్యాస్తమయంలో కూడా జననం ఉంది మరణం ఉంది. ఇది అందరికీ తెలిసిన సత్యమే అయినా చదువుతుంటే చాలా బాగుంది కదా అనిపించింది. జననానికి ఉన్న ఉత్సవం మరణానికి ఉంటుందా అని రాశారు. ఇది ఎవరూ చెప్పలేని సమాధానమే కదా అని నాకనిపించింది. అలాగే రవీంద్రగారు ఇంకొకచోట జీవించి ఉన్నప్పుడే మరలా మరలా పుట్టడం అని రాశారు. అది చదువుతున్నప్పుడు నాకనిపించింది, మనం కూడా సూర్యోదయంతో పాటు ప్రతిరోజూ పుడుతూనే ఉన్నాం కదా ఇంకా మరణం గురించి ఆలోచించవలసిన పని ఏముంది. మన కర్తవ్యం మనం చేసుకుంటూ వెళ్తే జీవన్ముక్తి లభిస్తుంది కదా అని నాకనిపించింది.

తరువాత ఇక్కడ ముఖ్యంగా చెప్పవలసింది విద్య గురించి, గురువు యొక్క ప్రాధాన్యత గురించి రాశారు. విద్య ఉంటే అన్నీ ఉన్నట్లే అన్నారు. విద్య మనిషికి మార్గ నిర్దేశకమని, విద్య దైవంతో సమానమని, విద్య వలన కీర్తి, సుఖాలు, సంతోషాలు, బంధువులు అన్నీ ఉంటాయని అక్షరం వల్ల జ్ఞానం కలుగుతుందని రాశారు. అలాగే గురువు గురించి.. గురువు అంటే నిజమని, దేవుడు అంటే నమ్మకమని చాలా బాగా రాశారు కదా. ఇది అక్షర సత్యమే కదా.

ఇంకా ఇలా చెబుతూ ఉంటే చాలా చాలానే ఉన్నాయి. బౌద్ధుల ప్రాథమిక సూత్రాల గురించి రాశారు. 'ఓం మణి పద్మేహం' అనే మంత్రోచ్చారణ గురించి, మణిస్టోన్ శిలల ప్రాధాన్యత గురించి, నాలుగు దశాబ్దాల స్నేహబంధం గురించి, నేను ఊరిలో లేకపోయినా ఊరు నాలోనే ఉందని ఊరి గురించి ఇలాంటివి ఎన్నో ఎన్నెన్నో భాషారూపంలో చెప్పలేనివి మనసులో పదిలంగా నిలిచిపోయేవి చాలా ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే బేస్ క్యాంప్‌లో తను గడిపిన 50 నిమిషములు తన 50 సంవత్సరముల జీవితం అన్నారు. తన 50 సంవత్సరముల జీవితం గురించి ఒక్క మాటలో, 'కలలకు అందని కళ్లకు చాలని ప్రపంచం హిమాలయం, జీవించడం అంటే ప్రకృతిని ఆస్వాదించడం, పంచభూతముల ప్రశస్తం పంచేంద్రియ పరమానందం' ఇవన్నీ కలిపి మహిమాలయం.

చాలా బాగుంది కదా.

చివరగా ఒక్క మాట– తెలుగువాడిగా పుట్టిన రవీంద్ర గారు ఉద్యోగపరంగా అమెరికాలో నివసిస్తున్నా కూడా తెలుగు మాట్లాడుతూ, తెలుగు గ్రంథాలు చదువుతూ, తెలుగు కవులను అభిమానిస్తూ రెండుసార్లు హిమాలయాలకు వెళ్లి తెలుగు సంస్కృతి సంప్రదాయాలను మహిమాలయం అనే పుస్తకరూపంలో భద్రపరిచి మన కందించారు. పూనాటి రవీంద్రగారిని అభినందిస్తూ ఇలాంటి పుస్తకాలు మరెన్నో రాయాలని కోరుకుంటున్నాను.

# మరో పౌరాణిక జ్ఞాపకాలు





# తాతిగాడి పాట

ఇది ఇప్పటి మాట కాదు. ఇప్పటి కథ కాదు.

చాలా ఏళ్ల క్రితం పసలపూడిలో జరిగిన కథ. గాయకుడూ, చాలా గొప్ప ప్రేమికుడూ అయిన ఆ తాతిగాడి కథ.

ఎత్తైన గోదావరి కాలవగట్టు దిగి దిగువలో వున్న లేతాకు పచ్చటి మా వూళ్లోకెళ్లాలంటే సన్నటి మట్టిబాట. ఆ పాటి మట్టి బాటకి ఎడంపక్కనున్న తోటలో వాడ్రేవువారి దివాణం. కుడిపక్కన తోట తప్ప ఇంకేంలేదు. చుట్టూ పొలాలూ పంటచేలూ ఉండటం వల్ల ఊర్నిండా బోల్డు గాలి. ఊళ్లో చాలాభాగం తాటాకిళ్లు. అక్కడ అరెకరం స్థలాల్లో వాడపల్లి పెంకుటిళ్లు, రెండు మూడయితే పెంకుతో నేసిన మండువాలోగిళ్లు. అసలుకొస్తే ఆ ఇళ్ల కంటే నీడనిచ్చే చెట్లు. కరెంటు లేకపోడం వల్ల సన్నటి వీధుల్లో పాతేసిన కొయ్య స్థంభాలకి బిగించిన పలకల చిమ్నీలోపలి దీపాల్ని పొద్దోయేకా పంచాయితీ ఆఫీసుకి సంబంధించిన మనిషొచ్చి వెలిగిస్తాడు. ఇక ఇళ్లల్లో అయితే ఇళాయిబుడ్లూ, కోడిగుడ్డు చిమ్నీ దీపాలూ, హరికెన్ లాంతర్లు. పండుగలూ పబ్బాలప్పుడు మాత్రం ఒకటీ అరా పెట్రోమాక్స్ లైట్లు.

ఇంక పొరుగూళ్లల్లో బంధువులు ఊరి మొదట్లో వున్న వెడల్పాటి ఆ గోదావరి కాలవలోంచొచ్చే గూటి పడవలు దిగి నడుచుకుంటూ వచ్చేవారు.

ఇలాంటి మా ఊరి అందాల గురించీ ఆ వూరంతా కలతిరుగుతా వీచే గోదారిగాలి గురించీ ఎంత సేపన్న చెప్పుకుంటాపోవచ్చు.

అలాంటి మా వూళ్లో మోతుబరి నల్లమిల్లి గంగారెడ్డి గారి మండువా లోగిట్లో పడ్డ దొంగలు, ఎక్కడెక్కడో మిద్దెమీదా గాదుల్లోనూ వున్న సామాన్లు తట్టలూ బుట్టలూ కిందకి తోసి గత్తరగత్తర చేసేసెల్లిపోయేరు.

మర్నాడు పొద్దుట అవన్నీ ఒబ్బిడిగా సర్దడానికి రెడ్డిగారి పాలేళ్లు చాలక బయటినించి పిలిపించిన కూలి జనాల్లో తాతిగాడు కూడా వున్నాడు.

వాటిల్లో పనికిరానివీ పాడయినియ్యీ ఎడ్లబళ్ల మీదేసి వూరి చివరున్న పుంతరేవులో పారేసెయ్యమన్నారు పెదరెడ్డిగారు.

అలాగా పనికిరానియ్యి పారేస్తుంటే వాటిల్లో ధగధగా మెర్సిపోతూన్న గాజురాయి ఒకటి దొరికింది తాతిగాడికి. దాన్నే చూసుకుంటా తీసుకెళ్లి పెద్ద పాలేరు కిస్తే, "పారెయ్యమన్న సామాన్లలోంచి పట్టుకొచ్చి నాకిత్తా వేంట్రా?" అంటా తిట్టేడా పెద్ద పాలేరయిన పోతురాజు.

జిలిక్కిలిక్‌మంటా భళేగా మెరుస్తున్న దాన్ని పారెయ్య బుద్ధెయ్యని తాతిగాడు కంసాలి గున్నయ్యగారి దగ్గరకి పట్టుకెళ్లి సన్నటి రాగితీగొకటి చిక్కంలాగ కట్టించి ఇంటికి తీసుకొచ్చి, రాత్రయ్యేకా తనకి ప్రాణంలో ప్రాణమైన తన పెళ్లాం సంపర్తమ్మ మెళ్లో వేస్తే ఆ చీకట్లో చక్కటి వెలుగులు. అసలే తనకిష్టమైన సంపర్తి మొఖం ఆ పలకల



రాయి వెలుగుల్లో తెగ మెరిసిపోతా, కళకళ్లాడిపోతుంటే అలా చూస్తా వుండిపోయేడు.

చిరాకేసిన సంపర్తమ్మ, "రోజూ చూసే నా పేద మొకాన్ని ఎంతసేపు చూస్తావ్?" అంటా విసుక్కుంది.

ఏం మాటాడని తాతిగాడు ఆ ముఖాన్ని చూస్తానే అన్నం తిన్నాడు. ఆ ముఖాన్ని చూస్తే పడుకోబోయే ముందు తనకి తెల్సిన చాలా పాటల్లో ఒకటైన, 'ఊర్మిళా దేవి నిద్ర' పాడుకుంటుంటే గోదావరి కాలవ దిగువలో వున్న కాకివారి సావరంనించొచ్చిన ఆ మనిషి తనెక్కడ్నిం చొచ్చేడో చెప్పి, "రేపు రాత్రి మా సావరంలో కథ చెప్పడానికి నిన్ను రమ్మంటున్నారు మావోళ్లు. అసలు నీకెన్ని కథలు తెల్సు?" అన్నాడు.

"బాలనాగమ్మ కథ తెల్సు," అన్నాడు తాతిగాడు.

"ఇంకా ఏం తెల్సు?" అన్నాడా వచ్చిన మనిషి.

"బట్టి విక్రమార్కుడి కథ, బొబ్బిలిరాజుల కథ, శెరా బందిరాజు కథ, మరాఠీ కథ, దేశింగురాజు కథ... ఇలా చాలా తెల్సు."

"మావోళ్లకి చెపుతాను, రేపు సందలడ్డాకా వచ్చెయ్యి," అనేసా మనిషెళ్లిపోయేకా దగ్గరకొచ్చిన సంపర్తమ్మ, "అయితే, రేపు రాత్రి కథ చెప్పడానికి వస్తానని ఒప్పుకున్నావా ఆ కాకోరి సావరం మనిషి దగ్గర?" అంది.

మెళ్లో వేలాడ్తున్న రాయి వెలుగుల్లో పెళ్లాం మొకాన్నే చూస్తున్న తాతి ఒప్పుకున్నాన్నట్టు చెప్పేడు.

"ఎందుకొప్పుకున్నావ్ ? ...ఎల్లుండి చెవిటి కరణం గారి దొడ్లో ఆవుల్ని ద్రాక్షారం దూళ్ల సంతకి తోలుకెళ్లే పనికి బజాణా పుచ్చుకున్నావు? తెల్లవార్లూ కథ చెపితే మళ్లీ పొద్దున్నే ఎళ్లలేవు గదా? నీరసమొచ్చి పడిపోతావేమో నని భయంగా వుంది నాకు," అంది.

ఆ రంగుల పలకలరాయి వెలుగుల్లో పెళ్లాం ముఖం చూస్తున్న తాతి, 'ఈ మనిషి ముఖాన్నే గుర్తు చేసు కుంటాపోతుంటే కొండంత బలం నాకు. నీరసం రాద మేంటీ, ఎటకారంగాకపోతేనీ?' అంటా నవ్వుకున్నాడు.

*

బాగా రాత్రయ్యింది.

ఊరు మాటు మణిగింది.

లాంతరు పట్టుకుని ఆ సన్నటి మట్టిబాటలోంచి నడుచుకుంటా కాలవ ఒడ్డు మీదకొస్తున్న తాతిగాడి వెనకాలే ఎండిపోయిన ఆనబగాయతో చేసినా చిన్న తంబుర పట్టుకుని నడుస్తున్న సంపర్తి. వెడల్పాటి కాలవ ఒడ్డున ఆపిన పడవలో ఆడమనిషి ఒడ్డునే మూడు రాళ్లెట్టి వెలిగించిన పొయ్యి మీద కిళేల (ఒకరకం చేపలు) పులుసు కాస్తుంటే, చలి కాగుతున్నాడా మొగుడు.

ఆ వాసనకి అదోలా ఇదయిపోతా, వాళ్లనే చూస్తా నడుస్తున్నోళ్లు లాకుల మధ్య వంతెనెక్కి దిగుతా ఆ కాకివారి సావరం లోపలికొస్తుంటే సన్నటి ఆ సందుల్లో పాకల ముందూ, చెట్ల కిందా జనం. ఆ చిన్ని ఆంజనేయస్వామి గుడి దగ్గరకొస్తున్నారు.

దేవుడి విగ్రహానికి ముందున్న ఆ మెట్టుమీద కూర్చున్న తాతి, ఆ చెకుముకి రాయి కాంతిలో మెరిసి పోతున్న భార్య ముఖాన్నే చూస్తా జరాచంద్రుడి కథ చెపుతుంటే ఊఁకొడ్తుంది. అలా చెపుతా చెపుతానే చేతిలో తంబుర మీటుతా పాటందుకున్న తాతి మాగొప్పగా పాడుతుంటే చూస్తానే వుండిపోతున్నారా జనాలు.

బాగా రాత్రయ్యింది.

కళ్ల ముందు బొమ్మ కట్టేలా కథ చెపుతా మధ్య మధ్యలో అందమైన ఆ పెళ్లాం ముఖం చూస్తానే మా గొప్పగా పాడుకుంటాపోతుంటే మామిడాడ గోపురాల మీద బొమ్మల్లా అలా కూర్చునుండిపోయేరు జనాలు.

అర్ధరాత్రయ్యింది.

తాతిగాడి మాటా పాటా దిగువ గోదారిలా సాగుతా పోతుంది.

అపరాత్రయ్యింది.

వరదొచ్చినప్పటి గోదార్లోలాగ ఆ తాతిగాడి మాటా పాటా ఉరకలెత్తుతానే వుంది.

ఎప్పుడో తెల్లవారురుఝామప్పుడు కథ పూర్తయ్యిందని తాతిగాడు మంగళం పాడుతుంటే ఆ జరాచంద్రుడి కాలం నించీ లోకంనించీ మన లోకంలో కొచ్చిన జనాలు, "అప్పుడే అయిపోయిందా... ఔనొరే... ఎంత బాగా చెపుతా పాడ్తున్నావ్. ఎవరన్నా నీ మనసులో వున్నారా...

ఆ మనిషిని తల్చుకుంటా చెప్తున్నావ్ గదా ఇంత బాగా," అనడిగిన ఒక ముసిలోడి ప్రశ్నకి నవ్వేసేడు.

తాతిగాడి దగ్గర కొచ్చిన ఆ సావరం జనాల్లో పెద్ద సంటిరావుఁడు, "ఏదో అనుకుని నీకు కబురెట్టేంగానీ, మా గొప్పగా చెప్పి మతులు పోగెట్టేవురా ఆదిగా... పిలవడానికి ముందు అడక్కుండా ఇప్పుడడుగుతున్నం దుకు ఏమీ అనుకోకొరే..." అంటుంటే, "భళేవోరే," అంటా సామాన్లు సర్దుకుంటున్నాడు తాతిగాడు.

"ఎంతిమ్మంటావురా తాతీ?"

"ఒకరోజు కూలిడబ్బులివ్వండి చాలు."

"అంతేనా!!!"

"రేపు రాత్రి మళ్లీ ఎవరికైనా కథ చెప్పడానికి ఈ లాంతరులో నూని అయిపోయింది గాబట్టి ఆ నూని డబ్బులు కూడా ఏసిప్పించండి."

"అంతేనా!!!" అనా సంటిరావుఁడంటుంటే, "అంతే... అంతే," అంటా నవ్విందా సంపర్తమ్మ.

"ఇంత గొప్పగా కథ చెప్పిన నువ్వడిగేది ఇంతేనా తాతీ?"

"ఇంతే... ఇంతే."

ఆ కాకివారిసావరం జనం ఒకరోజు కూలిపని డబ్బులూ, లాంతర్లో నూనె డబ్బులూ తాతిగాడికిస్తే ఆడాటిని సంపర్తమ్మకిచ్చి, తెల్లారుతుంది మరి పద మన్నాడు.

*

వాడ్రేవువారి దివాణంలోకొచ్చిన వెంకట పార్వతీశ్వర కవుల్ని గుఱ్రాల మీదెక్కించి ఊరేగించే కార్యక్రమం జరుగుతుంది పసలపూడిలో.

రెండు గుఱ్రాల తాళ్లూ పట్టుకున్న తాతిగాడు వాటి ముందు నడుస్తా ఒక గుఱ్రం మీద తన సంపర్తమ్మా, రెండో గుఱ్రం మీద తనూ ఎక్కి కూర్చుని కాలవకాడ్నుంచి అలా తిన్నగా తూర్పుపేటలో రాములోరి గుడిదాకా ఊరేగితే ఎంత బాగుంటదీ అని కలగంటుంటే తన దగ్గరకా దుర్గామల్లేశొచ్చి, "పేర్వేల బ్రాహ్మల దొడ్లో ఆవు ఈనడానికి నానా అవస్థాపడతందంట. ఆళ్ల పాలేరు బూరయ్యగాడు సందకాడే అత్తోరి ఊరెల్లిపోయేడు. గాబట్టి, తెల్లారేకా మీ ఆవిడతోపాటు నిన్నొచ్చెయ్యమంట న్నారు," అన్నాడు.

పొద్దుటే పెళ్లంతో పాటు బయల్దేరెల్లిపోయినాడు దొడ్లో ఆ ఆవు ఈనిన ప్రాంతంలో చెల్లాచెదురైపోయున్న మాయని పోగేసి మూటగట్టేసి కొబ్బరిచీపురుతో పరపర మంటా తుడుస్తుంటే, అప్పుడే పుట్టిన ఆ లేగదూడని వేడ్నీళ్లతో స్నానం చేయిస్తా, "భూమ్మీద పడిపోయిందండీ గోవు మాలచ్చిమి," అంటా ఒకటే సంబరంతో దాన్ని దువ్వడం మొదలెట్టింది సంపర్తమ్మ.

ఆళ్లిద్దరూ ఆ గోమాతకలా సేవలు చేస్తుంటే చాలా సంబరంగా చూస్తున్న బ్రాహ్మలు అంతా అయ్యేకా కుంచెడు బియ్యం కొలిచి వాళ్ల దొడ్లో కాసిన ఆనబగాయ ఇస్తే ఒకటే సంబరంతో బయల్దేరేరా మొగుడూపెళ్లాలు.

రాత్రి సంపర్తమ్మ ఎండిరెయ్యలేసి రుచిగా కాసిన ఆ పులపుల్లటి ఆనబగాయ పులుసు అన్నంలో కలుపు కుని తింటా మెరుపుల రాయి కాంతిలో పెళ్లాం ముఖాన్నే చూస్తుంటే, "రేప్పొద్దున్న పనేంటీ?" అంది.

"ఎవళ్లూ కూలికి పిలవలేదు గదా? పనేంలేదు," అన్నాడు.

"రోగిబీదు అవతలున్న గరిగపాటి చిట్టిగారి పొలాల మధ్య పిల్లకాలవలో మావు కట్టేవు మర్చిపోయేవా?" అంది.

"అవును గదా!" అన్న తాతి మర్నాడు పొద్దున్నే బయల్దేరెళ్తుంటే నీళ్ల చెంబులు పట్టుకుని రోగిబీట్లో కెళ్తున్న ఆడోళ్లూ ఖాళీచెంబుల్తో తిరిగొస్తున్న ఆడోళ్లు చప్పుడు లేని సందడిలాగుంది. వాడ్రేవోరి తోట కాపలా కాసే చింతా అమ్మిరెడ్డి దుడ్డుకర్రతో నడుచుకుంటా వస్తున్నాడు. నెత్తిమీద గంపెట్టుకుని నడుచుకుంటా వెళ్తున్న తాతిగాడు బాగా ముందుకెళ్లి ఆ చిట్టిగారి పంటపొలాల మధ్య నడుస్తా పొలాల మధ్య సన్నటి బోదీ కాలవ మూల మావు కట్టేసుంది. మావు అంటే వెదురు నల్లుతో అడ్డంగా అల్లిన వెడల్పాటి పెద్ద బుట్ట... చేపల బుట్ట. దాంట్లో చేపలకంటే బొమ్మిడాయిలు బాగా పడతాయి. గమ్మత్తేంటంటే ఒకసారి దాని పెద్ద బొర్రు లోంచి లోపలి కెళ్లిన బొమ్మిడాయి లోపల గట్టిన ముళ్లల్లో ఇరుక్కుపోడం వల్ల మళ్లీ వెనక్కి రాలేదు.



ఆ మావు తీసి తన బుట్టలోకి దులుపుతుంటే బోల్డన్ని బొమ్మిడాయిలు. కులకులమంటా కదుల్తున్న ఆటినే సంబరంగా చూస్తా తట్టగల్ల రుమాలు తలపాగా చుట్టుకున్న నెత్తిమీదెట్టుకుని ఇంటికొచ్చిన తాతి, సంపర్తి కిస్తే పులుసు కోసం పుంజీడు ముదర బొమ్మిడాయిలు దాకలో వేసుకుని మిగతావి అమ్మడానికి ఊళ్లోకి బయల్దేరెల్లింది.

గోపడితోట, దేవాంగుల వీధి, గవల్లపేటా తిరిగిన సంపర్తమ్మ మొత్తం బొమ్మిడాయిలన్నీ అమ్మేస్తే బేడ డబ్బులొచ్చినియ్యి.

అవట్టుకుని వారణాసోళ్ల కిరాణాకొట్లో కెల్లి బియ్యం, పప్పు, ఉప్పుల్లాంటి వెచ్చాలు కొనుక్కుని ఇంటికి బయల్దేరింది.

✻

ఆవేళ భళేగా కుదిరింది బొమ్మిడాయిల ఇగురు. వండేటప్పుడు నడుం దగ్గర పగిలిన ఆ ముదర బొమ్మిడాయిల ఇగుర్ని అన్నంలో కలుపుకుని, 'ఆహా... ఓహో...' అంటా మధ్యమధ్యలో ఆ పెళ్లాన్నే చూసుకుంటా తింటున్న తాతిగాడితో, "ఎవరో వస్తున్నారు," అంది.

చూస్తే పాకచూరులోకి దూరి సరాసరి తన దగ్గర కొచ్చేసిన పొట్టి సూరెడ్డి దొంతిరి కాళ్ల మీద తన ముందు కూర్చుని, "ఇవ్వేళ రాత్రికి నువ్వు కథ చెప్పాల్రా తాతీ?" అన్నాడు.

"ఏ కథ?" అన్నాడు తాతి.

"విరాటపర్వం. ఈ ఏడాది వర్షాలు బొత్తిగా లేవు గదా! నువ్వా విరాటపర్వం చెపితే కురుస్తాయని అనుకుంటూ మనూరి పెద్దలు నన్ను పంపించేర్రా," అన్నాడు.

"మొత్తం తొమ్మిది రాత్రుల్లు చెప్పాలి సూరెడ్డిగారూ."

"తెల్సురా, ఈ రాత్రినించే మొదలెట్టాలి మరి."

✻

సీతారామలక్ష్మణులూ, ఆంజనేయస్వామి కొలువై వున్న ఆ పాతకాలంనాటి వాడపిల్లి పెంకుల్తోనేసి ఉన్న ఆ రామాయలం లోపల రెండు, మూడు లాంతర్లు వెలుగుతున్నాయా రాత్రిపూట. ఊళ్లో పెద్దాళ్లంతా అక్కడే గుమిగూడున్నారు. ఆ గుడి ముందు కలతిరుగుతున్న మూడు ఊరకుక్కలూ తాతిగాడి మొగుడూ పెళ్లాల్ని చూసి తోకలూపుతుంటే వాటి మధ్యలోంచొచ్చినా ఇద్దరూ

దేవుళ్లకి దణాలు పెట్టుకుని మరి మొదలెట్టేటప్పటికి పుట్టికి ఒకళ్లొకళ్లొకళ్లు చొప్పున ఊరంతా దిగిపోయింది.

తాతిగాడా భారతంలో విరాటపర్వం చెపుతా పాడుతుంటే విరటుడూ, ఉత్తర, ఉత్తర కుమారుడూ ముఖ్యంగా సింహబలుడు అక్కడికొచ్చేసి మా రాములోరి గుళ్లోపల కలతిరుగుతున్నారు.

ద్రౌపతి మాలిని అన్న పేరుతో అక్కడికి చేరి సైరంధ్రి వృత్తి చేస్తున్న దృశ్యాలు మా కళ్ల ముందు కొచ్చేసి నియ్యి.

సంపర్తమ్మని చూసుకుంటా కథ చెపుతా మధ్య మధ్యలో తంబుర మీటి పాడుతుంటే చూస్తున్న జనాలు ఇంత బాగా అతనితో పలికిస్తున్నోళ్లెవరో ఉన్నారీడి గుండెల్లోపల. ఈడు చెప్పట్లేదు. ఏదో శక్తి ఈడి లోపలకి దూరి ఇలా చెప్పిస్తుంది. 'అవునుగదా?' అంటా జనాలు అడుగుతుంటే, 'ఏదో లెద్దురూ,' అంటా నవ్వేస్తున్నాడు.

ఎనిమిది రోజులైపోయింది.

విచిత్రమంటే విచిత్రమే.

ఆవేళ పొద్దుట్నుంచీ ఒకటే ఈదురుగాలులు. అవాగిపోయేకా ఆకాశంనిండా గుమిగూడిపోయిన నల్లటి మబ్బులు.

రాత్రయ్యేటప్పటికి ఉరుములు మెరుపులు. వర్షం రాబోతుందన్న సంబరంతో గుడివేపు పరుగులెడ్తున్నారు జనాలు.

కాసేపటికి మొదలైపోయింది వర్షం. ఒకటే హోరుగాలి.



జనాల మధ్యలోకొచ్చినా పొట్టి సూరెడ్డి, "ఈవేళింకా తాతిగాడు రాకపోవచ్చు," అన్నాడు.

"ఎందుకూ?" అన్నారు.

"వర్షం తెగ పెరిగిపోతుంది గదా! జనాన్ని ఎగర గొట్టేసేలాగున్నాయి ఈదురుగాలులు," అన్నాడు.

"ఇన్నాళ్లూ మాగొప్పగా చెప్పినాడు ఈ ఆఖరిరోజు రాకపోతే చాలా వెల్తిగా వుంటది మరి."

"మీరన్నది చాలా సబబుగా వుందిగానీ ఎలా రాగలడు? ఊరికి దూరంగా ఉన్న ఆళ్ల పేటలోంచి. చూస్తన్నాంగదా గాలీవానా."

ఇంకెల్లిపోదారనేసుకుని లేచినోళ్లల్లా ఆ చీకట్లో లాంతరు వెలుగు కనబడితే చూసేరు... ఇద్దరి నెత్తుల మీదా సగానికి లోపల మడతెట్టిన గోనెసంచులు కప్పుకుని లాంతరూ, తంబురా పట్టుకునొస్తున్నారాళ్లు.

జనాల్లో ఒకటే సందడి.

గుడిలోపలకొచ్చినాళ్లు రోజూలాగే దేవుళ్లకి దణ్ణం పెట్టుకున్నాక మరి మొదలెట్టేరు.

చాలా అద్భుతంగా సాగి ముగిసిందా విరాటపర్వం తాలూకు ఆఖరి భాగం.

మా గొప్పగా కురుస్తుందా గాలివాన.

*

తడిసి ముద్దవుతానే ఆ సందులూ గొందులూ దాటు కుంటా వాళ్ల పేటలో వున్న వాళ్ల పాకలోకెళ్లినాళ్లిద్దరూ తలలు తుడుచుకుని పొడిబట్టలేసుకున్నాకా పొద్దుటి పొడన్నం తిని పక్కమీదికి వాలేరు.

పాకచూరుకి వేలాడదీసిన హరికెన్ లాంతరు వెలుగులో నిద్రలోకి జారిపోతున్న తన సంపర్తమ్మని చూసుకుంటా, బయటి గాలివాన చప్పుళ్లు వింటా ఎప్పటికో నిద్రలోకెల్లినా తాతిగాడికి మర్నాడు ఎంత పొద్దెక్కినా చలి వల్ల లేవబుద్దెయ్యలేదు, చల్దిపొద్దు దాటేక లేచిన తనకి బయట కురుస్తున్న వర్షం చప్పుళ్లు వినిపిస్తానే వున్నాయి.

"సంపర్తీ."

సమాధానం లేదు.

"ఇదిగో నిన్నే... సంపర్తీ... సంపర్తమ్మా."



బదులు రాకపోయేటప్పటికి పక్కమీంచి లేచిన తాతిగాడు పిలుస్తానే బయటికొచ్చేడు.

ఎక్కడా కనపడ్లేదు సంపర్తమ్మ.

ఎదురుపాకలో వుండే కాకి దాసుగాడి పెళ్లాన్నడిగితే, పొద్దుట చీకట్లో వచ్చి టీ పొడుం తెద్దారని వారణాశి భద్రం కిరాణాకొట్టు దగ్గర కెళతానంటే ఆళ్ల తాలూకు గొడుగిచ్చిందంట.

ఆ కిరాణాకొట్టు దగ్గరకెళ్లడిగితే, "ఆ చీకట్లో వచ్చినా మనిషి టీ పొట్లం పట్టుకునెళ్లిపోయింది గదా?" అందా భద్రంగారి పెళ్లాం ప్రభావతి..

ఆ తుఫానుగాలికి పడతాలేస్తా తడిసి ముద్దయి పోతున్నా తాతిగాడు వాళ్ల పేటంతా కలతిరిగి వెతుకుతుంటే మధ్యాహ్నం దాటిపోతుంది.

తెల్సిన ఇళ్లకెళ్లి అడుగుతా తిరుగుతుంటే దీపాలవేళ కావస్తున్నా వర్షం ఆగడంలేదు, వాళ్ల సంపర్తమ్మ జాడ తెలీడం లేదు.

అలా వెతుక్కుంటా పోతున్న తాతిగాడు లక్షాధికారి నల్లమిల్లి బుచ్చిరెడ్డిగారు కొత్తగా కట్టబోతున్న అద్దాలమేడ కోసం తీసిన పునాదుల దగ్గరాగేడు.

రెండతస్తుల మేడ గాబట్టి చాలా లోతుగా తీసినా పునాది గోతులు ఆక్కుండా కురుస్తున్న వర్షానికి పూర్తిగా నిండిపోయి నేలతో సరిసమానమైపోయినియ్యి.

తడుస్తా ఆ గోతుల పక్కనించెళ్తున్న తాతిగాడికి నీళ్లల్లో తేల్తున్న తాటాకు గొడుగు కనిపించింది.

ఆత్రంగా ముందుకెళ్తున్నాడు.

దీపాలవేళవుతుంది గాబట్టి పావువంతు వెలుగూ ముప్పావు వంతు చీకట్లో బోర్లాపడిపోయి నీళ్లలో తేలతా కనిపించిందా సంపర్తి శవం... తన సంపర్తమ్మ శవం.

రెప్ప ముయ్యకుండా చూస్తున్నాడు తాతిగాడు.

చీకట్లో నేలనుకుని ఆ నీళ్లల్లో అడుగేసి ఆ నీళ్లల్లో దిగడి పోయిందల్లా అడుగుతీసి వెనక్కేయ్యబోయి అట్టడుకెళ్లిపోయిన తన సంపర్తమ్మ శవం.

*

ప్రాణంలో ప్రాణమైన ఆ భార్య అలా కాలంచేసేకా మరి కథ చెప్పడం మానేసిన తాతిగాడు. ఆ తర్వా తెప్పుడూ నోరు విప్పి మాటాడ్లేదు. అలాగే ఏ ముక్కా పలక్కుండా వస్తున్నా తాతిగాడు మొన్న వర్షం కురుస్తున్న తెల్లవారురఝామున చివరిశ్వాస తన నోట్లోంచి వదిలేసేడు.



# పేరివారి పిట్టగోడ

అరుగులన్నిటిలోన ఏ అరుగు మేలు? పండితులు కూర్చునే మా అరుగు మేలు అన్నట్టుగా గోడలన్నిటిలోన ఏ గోడ మేలు అంటే... పోకిరీలు కూర్చునే మా గోడ మేలు అనేది పేరిలక్ష్మి. వాళ్లది చాలా పెద్ద దేవిడీ. ఆ దేవిడీ అటూ ఇటూ రెండు వీధులను కలిపి ఉండేది. అటు వీధిలో వాళ్లింటి ముఖద్వారం ఉంటే... ఇటు వీధిలో ఇక్కణ్ణుంచి అక్కడవరకూ ఎగిరి కూర్చునేందుకు వీలుగా, వెడల్పుగా గట్టిపిట్టగోడ ఉండేది. పిట్టగోడ నానుకుని బాదంచెట్లూ వేపచెట్లూ ఉండేవి. గోడమీది వారికి గొడుగులు పడుతున్నట్టుండేవి. స్కూలు పిల్లల దగ్గర నుంచి, కాలేజీపిల్లల వరకూ అందరికీ కేరాఫ్ అడ్రస్ ఆ పిట్టగోడే! పొద్దున ఆరింటికి పిట్టగోడ మేలుకుంటే... రాత్రి పదీ, పదకొండు వరకూ నిద్రపోయేది కాదు. కాలేజీకి వెళ్లాలన్నా, గుడికి వెళ్లాలన్నా, మార్కెట్‌కి వెళ్లాలన్నా, సినిమాకి వెళ్లాలన్నా పేరివారి పిట్టగోడ వీధిలోంచే వెళ్లాలంతా. అందుకే కుర్రాళ్లంతా అక్కడ కాపేసేవారు. నేనూ అక్కడే కాపేసేవాణ్ణి.

జాలిమ్ లోషన్ గజ్జితామరమందు, శ్రీ వేంకటేశ్వర క్లాత్ స్టోర్స్, వేణుగోపాలస్వామి గుడికి ఎదురుగా, మీ ప్రాంతీయ దినపత్రిక ఈనాడు లాంటి ప్రచారాలన్నీ పిట్టగోడను అంటిపెట్టుకునే ఉండేవి. సినిమా పోస్టర్ల సంగతి చెప్పనవసరంలేదు. గోడనిండా అవే! ఒకే టిక్కట్టుపై రెండు సినిమాల ప్రకటన ప్రత్యేక ఆకర్షణగా ఉండేది.

సాయంత్రం నాలుగు గంటలకి వేడివేడి మెత్తని పకోడీ వేసేవాడు వెంకట్రావు. ఆ పకోడీని బాదం ఆకుల్లో తింటూ గోడమీద కూర్చుని పిన్నలూ, పెద్దలూ కబుర్లలో పడేవారు. పులి-మేక, వైకుంఠపాళీ ఆడేవారు.

అగ్రహారంలోని అన్ని విషయాలూ ఆ గోడకి తెలుసు. ఏ కుర్రాడు, ఏ కుర్రదాన్ని ప్రేమిస్తున్నదీ, ఎవరు, ఎవరిని మోసంచేసిందీ, అక్రమసంబంధాలూ, అన్యాయాలూ అన్నీ తెలుసు దానికి. అయినా ఎన్నడూ నోరువిప్పిన పాపానపోలేదది. నోరు విప్పితే అగ్రహారం అతలాకుతలం అయిపోతుందనీ, తనని కూలదోసేస్తారనీ



# జ్ఞాపకాలు

❖ ఎ. జగన్నాథశర్మ

దానికెరుకే! ఎర్రని ఎండ, చల్లనివాన, ముంచేసే మంచుని అనుభవిస్తూ పేరీవారిపిట్టగోడ పదికాలాలుగా వర్థిల్లుతున్నది.

పేరిలక్ష్మి ఇటు పిట్టగోడ దూకే ఎక్కడికయినా వెళ్లేది. పెద్దపెద్ద కళ్లలో అనేకానేక కథలు దాచుకుని నా ముందే పిట్టగోడ దూకేది. చేతులు కట్టుకుని నిల్చుని ఉన్న నన్ను చూసి, కళ్లతో నవ్వేది. నాకు తెలిసి, కళ్లను మించిన గొప్ప ఆభరణం ఆడవారికి మరొకటి లేదు. ఎవరికోసం కాపేశావు? అడిగేది. ఎవరికోసమూ లేదంటే... నాలుక నిజాన్ని దాస్తుందేమోగాని, కళ్లు దాచలేవురా ఇడియెట్ అనేది. తాను వేణుగోపాలస్వామి ఆలయానికి వెళుతున్నానని చెప్పి, వయ్యారంగా వెళ్లిపోయేది.

లక్ష్మి వెళ్లిన పావుగంటకి నేను బయల్దేరాలి. బయల్దేరితే, అప్పటికి ఆమె ఆలయంలోని నందివర్ధనం చెట్టు కింద కూర్చుని ఎదురుచూసేది. కలిసి వెళ్లొచ్చు కదా? ఎందుకంత విరామం అని అడగొచ్చు. ఆలయానికి లక్ష్మి చేరుకునే వరకూ వాళ్లన్నయ్య ఆమెను ఓ కంట కనిపెడుతూ ఉంటాడు. చేరుకున్నదంటే... క్షేమం అనుకుంటాడు. మరి పట్టించుకోడు. ఆ కిటుకు కనిపెట్టే మేమిలా ప్రవర్తిస్తున్నాం.

నందివర్ధనంచెట్టు గుబురులా ఉండేది. ఆ గుబురులో కూర్చుంటే... ఇతరులకి కనిపించే అవకాశం తక్కువ. అక్కడ లక్ష్మీ, నేనూ కూర్చుని చాలా చాలా కబుర్లూ, కథలూ చెప్పుకునేవాళ్లం. కొత్తకథ ఏం రాస్తున్నావు? అని అడిగేది. రాస్తున్నదేమీ లేకపోయినా, ఏదో రాస్తున్నట్టుగా అప్పటికప్పుడు కథను అల్లి చెప్పేవాణ్ణి. అర్థంపర్థం ఉండేదికాదు కథకి. అయినా తానేదో అర్థంచేసుకున్నట్టుగా నవ్వేది లక్ష్మి. తర్వాత కథలూ, కబుర్లూ ఉండేవికావు. నిశ్శబ్దంగా కూర్చునే వాళ్లం. ఆ నిశ్శబ్దంలో మా ఉచ్ఛ్వాస నిశ్వాసలు భారంగా ఉండేవి. భయం భయంగా ఉండేవి. ఈ రాత్రి మా నాన్నకి, అమ్మ ఫలానా టిఫిన్ చేస్తోంది. నువ్వూ తింటావా? అడిగేది. తింటానంటే... ఎంతరాత్రయినా పిట్టగోడ మీద కూర్చో! తీసుకుని వస్తానేనేది లక్ష్మి. అలాగే తీసుకొచ్చేది. ఓణీలో దాచి భద్రంగా తెచ్చేది. ఎవరికీ కనిపించక, మూలగా, చీకట్లో గోడమీద కూర్చుని ఒకొరి కొకరం టిఫిన్ తినిపించుకునేవాళ్లం. వరినూక ఉప్మా కూడా లక్ష్మి తినిపిస్తూ ఉంటే బలే రుచిగా ఉండేది. అందులోని అల్లం కూడా తియ్యగా ఉండేది.

ఒకసారి వెంకట్రావు కంటబడ్డాం మేమిద్దరం. వాడు ఒంటేలు పోసుకుని, సిగరెట్ ముట్టించుకుంటుంటే... చీకట్లోని మేమిద్దరం వాడికి వెలుగులో దొరికిపోయాం. ఎవరది? అని కేకేసి, నన్ను గుర్తించి, ఆగిపోయాడు. నేను ఆసరికే పెద్దపోకిరీని. నాతో పెట్టుకుంటే... వాడి పకోడీబండి గల్లంతే! అంత అల్లరి చేస్తాను. అందుకే నోరు మూసుకుని వెళ్లిపోయాడక్కణ్ణుంచి. అయితే ఆ మూసిన నోరుని వాడెక్కడ తెరిచాడో తెరిచాడు. ఫలితంగా పేరిలక్ష్మికి పెళ్లిచూపులు జరిగాయి. ఆ తర్వాత పెళ్లి జరిగింది. పెళ్లి కావడంతో అగ్రహారం విడిచి, భిలాయి వెళ్లిపోయింది లక్ష్మి. నేనొంటరినయిపోయాను.

రికామీగా తిరుగుతుంటే... నన్ను విజయనగరం సంస్కృత కలాశాలలో జాయిన్ చేశారు నాన్న. అక్కడే అయిదేళ్లు గడిచిపోయాయి. ఈ అయిదేళ్లూ నేను పిట్టగోడనుగాని, లక్ష్మినిగాని గుర్తుచేసుకోలేదు. భాషా ప్రవీణ పూర్తిచేసిన తర్వాత, తిరిగొచ్చి, నాన్నగారి కోరిక మేరకు అగ్రహారంలో డిగ్రీ కాలేజీలో బి.ఏలో జాయినయ్యాను. అప్పుడు మళ్లీ పిట్టగోడను ఆశ్రయించాను. అమ్మలా అదుముకుంది గోడ. అక్కడి బాదం, వేపచెట్లు నాతో గుసగుసలాడాయి. అంతలో పేరివారి పెరటి తలుపులు తెరుచుకున్నాయి. పెద్దపెద్ద కళ్లతో నన్ను చూడసాగాయి. ❀



శ్రీ అట్లూరి & జలపతి

# చీకటిరాజ్యంలో వెలుగుతున్న హీరోలు!

***ప్రస్తుతం వెండితెరపై మాస్, యాక్షన్ సినిమాల హవా నడుస్తోంది. ముఖ్యంగా గ్యాంగ్‌స్టర్ డ్రామాలు బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తుండటంతో, తెలుగు సినిమా నుంచి తమిళ సినిమా వరకు పెద్ద హీరోలందరూ మాఫియా డాన్లుగా, గ్యాంగ్‌స్టర్లుగా మారేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ మధ్య వెండితెరపై ఈ మాఫియా డాన్ల హవా మరింత పెరిగింది.***

దాదాపు 47 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వెండితెరపై ఇద్దరు దిగ్గజాలు రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి నటించబోతున్నారు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో



తెరకెక్కనున్న ఈ పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాపై భారీ అంచనాలున్నాయి. ఈ సినిమాలో హీరోలిద్దరూ గ్యాంగ్‌స్టర్లుగా కనిపిస్తారని సమాచారం. 2027లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

అలా కనిపించడం ఇటు రజనీకి, అటు కమల్‌కు కొత్త కాదు. ఈ పాత్రలతో వాళ్లు గతంలో భారీ విజయాలు అందుకున్నారు. అయితే ఈ తరహా పాత్రలతో కలిసి నటించడం మాత్రమే ఇదే తొలిసారి. అప్పుడెప్పుడో 70ల్లో ఇద్దరూ కలిసి సినిమాలు చేశారు. మళ్లీ ఇన్ని దశాబ్దాల తర్వాత కమల్-రజనీ కలిసి నటించబోతున్నారు. దక్షిణాదిలోనే కాదు, భారత్‌లోనే అతిపెద్ద మల్టీస్టారర్ చిత్రంగా ఇది ఆసక్తి రేపుతోంది.

వాల్తేరు వీరయ్య వంటి ఘన విజయం తర్వాత మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి మళ్లీ జతకట్టారు. కోల్‌కతా నేపథ్యంగా సాగే ఈ కథలో చిరంజీవి 'కాకాజీ' అనే చీకటిరాజ్యం అధినేత పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇందులో తండ్రీకూతుళ్ల

అనుబంధం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. వచ్చే ఏడాది సంక్రాంతికి దీన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

మాస్ ఇమేజ్‌కు పెట్టింది పేరు చిరంజీవి. ఇన్నేళ్లయినా ఆయనకి అది చెక్కుచెదరలేదు. మొన్నటికిమొన్న వచ్చిన మన శంకరవరప్రసాద్‌లో చిరంజీవి మాస్ మూమెంట్స్‌ను ఈ తరం కుర్రాళ్లు కూడా ఎంజాయ్ చేశారు. ఇక ఎనర్జీ సంగతి చెప్పనక్కర్లేదు. సినిమా సినిమాకు ఆయన వయసును తగ్గించుకుంటూ వెళ్లిపోతున్నారా అనిపిస్తోంది. సో... గ్యాంగ్‌స్టర్ పాత్రను పోషించడం చిరంజీవికి పెద్ద ఇబ్బంది కాదు.

అన్నట్టు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో చేయబోయే సినిమాలో కూడా ఇదే తరహా పాత్ర ఉంది. అది చిరంజీవి పోషిస్తారా లేక ప్రతినాయకుడు పోషిస్తాడా అనేది క్లారిటీ లేదు. దసరా చిత్రంతో తనదైన ముద్ర వేసిన శ్రీకాంత్ ఓదెల, మెగాస్టార్‌తో ఒక భారీ యాక్షన్ సినిమా ప్లాన్ చేశాడు. నాని నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం 2027లో సెట్స్ మీదకు వెళ్లే అవకాశం ఉంది. ఈలోగా ఈ సినిమాలో చిరంజీవి పాత్రపై కూడా క్లారిటీ వస్తుంది.

గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలయ్య మరోసారి మాస్ జాతర చేయబోతున్నారు. ఈ చిత్రం ముంబై మాఫియా నేపథ్యంలో సాగే స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ డ్రామా. వీరసింహారెడ్డి తరహాలోనే ఇందులో కూడా బాలయ్య తరహా యాక్షన్ సన్నివేశాలు, ముంబై చీకటి సామ్రాజ్యం నేపథ్యంలో అద్భుతంగా ఉండబోతున్నాయని సమాచారం. నిజానికి బాలయ్య చిత్రావళిలోకి అనుకోకుండా వచ్చింది ఈ చిత్రం. ఇంతకుముందు వీళ్లిద్దరూ కలిసి ఓ చారిత్రక కథని స్క్రిప్ట్‌గా సిద్ధం చేశారు. అందులో హీరోయిన్‌గా నయనతార అని కూడా ప్రకటించారు. కానీ బడ్జెట్ పరిమితుల వల్ల ఆ కథను పక్కనపెట్టారు. దాంతో ఈ మాఫియా మూవీ తెరపైకొచ్చింది. ఈ సినిమా కోసం బాలకృష్ణ పూర్తిగా మారబోతున్నారు. పాత్ర కోసం ఆయన దేనికైనా రెడీ అనే విషయం మనకి తెలిసిందే కదా.





సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న స్పిరిట్ చిత్రం పోలీస్ వర్సెస్ గ్యాంగ్‌స్టర్ కథాంశంతో సాగుతుంది. ఒక నిజాయితీ గల పోలీస్ ఆఫీసర్, మాఫియా సామ్రాజ్యాన్ని అంతం చేయడానికి తనే గ్యాంగ్‌స్టర్‌గా మారితే ఎలా ఉంటుందనే పాయింట్‌తో ఈ సినిమా ఉండబోతోంది. ఇందులో ప్రభాస్ రెండు భిన్నమైన గెటప్స్‌తో కనిపించబోతున్నారు. ఒక పార్శ్వంలో పోలీస్‌గా, మరో లుక్‌లో మాఫియా డాన్‌గా కనిపించబోతున్నారు.

ప్రభాస్‌కు ఇలాంటి పాత్రలు కొత్త కాదు. గతంలో ఆయనకి ఇలాంటి పాత్రలు పోషించిన అనుభవం ఉంది. ప్రభాస్‌కు గుర్తింపు తెచ్చిన పాత్రల్లో బిల్లాలోని డాన్ పాత్ర కూడా ఒకటి. ఆ తర్వాత కూడా ఈ తరహా పాత్రల్లో కనిపించారు. వీటిలో ముఖ్యంగా చెప్పుకోదగ్గ పాత్ర ఛత్రపతి. మళ్లీ ఇన్నాళ్లకు స్పిరిట్ కోసం తనలోని డాన్‌ను నిద్రలేపారు రెబల్ స్టార్.

ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న డ్రాగన్ సినిమా కూడా ఈ జానర్ కిందకే వస్తుంది. ప్రశాంత్ నీల్ చిత్రాలు అంటేనే గ్యాంగ్‌స్టర్ కథలు అని చెప్పుకోవాలి. ఎన్టీఆర్‌తో ఆయన తీస్తున్న డ్రాగన్ కూడా గతకాలంలో జరిగిన కథగా రూపొందుతోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు అని టాక్. ఇందులో ఒక పాత్రలో ఆయన గ్యాంగ్‌స్టర్‌గా కనిపించబోతున్నారట. అంతర్జాతీయ స్థాయిలో జరిగే మాఫియా నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది.

ఎన్టీఆర్ కూడా ఇంతకుముందు గ్యాంగ్‌స్టర్ పాత్రల్లో కనిపించారు. బాద్‌షా సినిమాలో తారక్



పోషించిన పాత్రకు మంచి పేరొచ్చింది. ఆ తర్వాత అలాంటి క్యారెక్టర్లకు దూరమయ్యారు తారక్. *ఆర్ఆర్ఆర్, వార్-2, దేవర-1* లాంటి సినిమాలు చేసినా ప్రేక్షకులు ఏదో మిస్సయిన అనుభూతి పొందారు. ఆ మిస్సయిన దానిని *డ్రాగన్*తో అందించ బోతున్నారట ఎన్టీఆర్. ఎన్టీఆర్ నటన అదిరిపోయే లెవెల్లో ఉంటుంది. ఈ నటనకు గ్యాంగ్‌స్టర్ పాత్ర తోడైతే, సినిమా హాళ్లలో మాస్ జాతరే.

నాని, సుజీత్ దర్శకత్వంలో *బ్లడీ రొమియో* అనే డిఫరెంట్ మూవీ చేస్తున్నారు అని తెలిసిందే. ఇది కూడా గ్యాంగ్‌స్టర్ సినిమానే. సాధారణంగా డ్రగ్స్, ఆయుధాల మాఫియా చూస్తుంటాం, కానీ ఇందులో నానిని ముందుగా చెఫ్‌గా చూపిస్తున్నాడు సుజీత్. ఆ తర్వాత మరో షేడ్‌ను పరిచయం చేయబోతున్నాడు. నాని తన కెరీర్‌లోనే ఎన్నడూ చూడని విధంగా ఒక స్టైలిష్ గ్యాంగ్‌స్టర్‌గా ఇందులో కనిపించబోతున్నారని చెప్పొచ్చు.

కేజీఎఫ్ సిరీస్‌తో గ్యాంగ్‌స్టర్ సినిమాలకు కొత్త నిర్వచనం ఇచ్చిన యశ్, ఇప్పుడు *టాక్సిక్*తో రాబో తున్నారు. 1940-70 కాలంలో గోవాలో జరిగే డ్రగ్ మాఫియా నేపథ్యంలో ఈ సినిమా సాగుతుంది. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో యశ్ తండ్రీకొడుకులుగా రెండు విభిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపించనున్నారు. ఇక అతడి గ్యాంగ్‌స్టర్ లుక్‌తో ఇప్పటికే గ్లింప్స్ రిలీజై, సూపర్ హిట్టయిన సంగతి తెలిసిందే.

ఈ జాబితాలోకి పవన్ నటించిన *ఓజీ* సినిమా కూడా ఉంది. ముంబైలో పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్‌గా పవన్ కళ్యాణ్ ఓజాస్ పాత్రలో కనిపించారు. పవన్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది *ఓజీ* సినిమా. అలా గ్యాంగ్‌స్టర్ పాత్ర పవన్ కెరీర్‌లో చిరస్థాయిగా నిలిచిపోయింది. నిజానికి ఈ సినిమా కంటే ముందు కూడా ఆయన *పంజా, బాలు* లాంటి సినిమాల్లో గ్యాంగ్‌స్టర్ పాత్రలు పోషించారు కానీ *ఓజీ* మాత్రం వేరు. అభిమానులకు పండగలాంటి సినిమా ఇది. ఇప్పుడు దీనికి సీక్వెల్‌గా *ఓజీ2* రానుంది. అదే పాత్రలో పవన్‌కళ్యాణ్ కనిపిస్తారు.

ప్రస్తుతం పవన్‌కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రిగా కొనసాగుతున్నారు. కొన్నాళ్లు రాజకీయ, ప్రభుత్వ కార్యక్రమాలకే ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తు న్నారు. అందుకే, సినిమాల నుంచి విరామం తీసు కున్నారు. ఈ ఏడాది చివర్లో దర్శకుడు సురేందర్ రెడ్డి చిత్రంతో పాటు *ఓజీ2* ప్రారంభించేలా ఆలోచన చేస్తున్నారని సమాచారం.

ఇక తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కూడా తన కెరీర్‌లో గ్యాంగ్‌స్టర్ మూవీస్‌ను అద్భుతంగా పండించారు. లోకేష్ కనగరాజ్ *లియో*లో గ్యాంగ్‌స్టర్‌గా మెప్పించిన ఆయన, అంతకుముందు కూడా ఇలాంటి పాత్రలు కొన్ని పోషించారు. తనకు అండర్ వరల్డ్ డాన్ పాత్రలంటే చాలా ఇష్టమంటూ ఓ ఇంటర్వ్యూలో కూడా చెప్పుకొచ్చారు విజయ్.

ఇక *శింబు అరసన్*, లోకేశ్ కనగరాజ్ చేస్తున్న *డీసీ*, అజిత్ *గుడ్ బ్యాడ్ అగ్లీ* సినిమాలు కూడా గ్యాంగ్‌స్టర్ చిత్రాలే. ఇలా చెప్పుకుంటూ పోతే గ్యాంగ్‌స్టర్ కాన్సెప్టుతో వస్తున్న సినిమాలు చాలానే ఉన్నాయి. ప్రస్తుత ట్రెండ్ ప్రకారం మాస్ ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పించాలంటే గ్యాంగ్‌స్టర్ డ్రామా ఒక పక్కా ఫార్ములాగా మారిపో యింది. స్టార్ హీరోల ఇమేజ్, దర్శకుల మేకింగ్ స్టైల్ తోడైతే ఈ సినిమాలు బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తాయి. రాబోయే రెండేళ్లలో ఈ గ్యాంగ్‌స్టర్ సినిమాలే వెండితెరను ఏలబోతున్నాయి.

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

OUR MISSION: TO IDENTIFY AND ADDRESS SOCIAL, CULTURAL AND EDUCATIONAL NEEDS OF NORTH AMERICAN TELUGU COMMUNITY IN PARTICULAR AND TELUGU PEOPLE IN GENERAL

TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
TANA
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Our Youth are Our Heritage
Est:1977
www.tana.org

# TANA ADVERTISING OPPORTUNITIES

## E - PATRIKA

| DESCRIPTION | 6-ISSUE | 12-ISSUE |
|---|---|---|
| FRONT INSIDE COVER PAGE | ~~$ 1,650~~ $825 | ~~$ 3,000~~ $1500 |
| BACK OUTSIDE COVER PAGE | ~~$ 1,650~~ $825 | ~~$ 3,000~~ $1500 |
| BACK INSIDE COVER PAGE | ~~$ 1,500~~ $750 | ~~$ 2,750~~ $1375 |
| FULL PAGE | ~~$ 1,250~~ $625 | ~~$ 2,300~~ $1150 |
| HALF-PAGE | ~~$ 650~~ $325 | ~~$ 1,200~~ $600 |

**Ugadi 2026**
**Special Discount**

**50% OFF**

**ON ALL 6-ISSUE & 12-ISSUE**

## WEEKLY NEWSLETTER

| 6 MONTHS | 12 MONTHS |
|---|---|
| ~~$1,650~~ $825 | ~~$3,000~~ $1500 |

**FOR MORE DETAILS PLEASE CONTACT:**

**SUNIL PANTRA**
Secretary
(248) 469 - 2349

**RAJA KASUKURTHI**
Treasurer
(201) 270 - 8648

advertisements@tana.org



ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

## TANA Member Benefits








### Car Rentals

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

### Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates- Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

### Residential Services

**Sherwin Williams:** Corporate Account# 7901-4243-4 Upto 60% off

**Mattress Firm:** Corporate Account#13081634 Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

### Automobile

**Discount Tires:** Corporate Account 63928 10% Discount on All tires Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956 15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634 15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246 15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285 25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776 Upto 30% off car parts and accessories Tax Exempt